



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 151 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు గురువారం 5 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :151 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE THU 5 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ముగిసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ భేటీ

### రెండున్నర గంటలపాటు సాగిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమావేశం

- వైసీపీ కుట్రలు, కూటమి సమన్వయంపై ప్రధానంగా చర్చ
- రాజ్యసభ స్థానాలు, నామినేటెడ్ పదవుల భర్తీపై సమాలోచనలు
- క్షేత్రస్థాయిలో ఉమ్మడి కార్యాచరణకు నిర్ణయం



**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య అమరావతిలో జరిగిన కీలక భేటీ ముగిసింది. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం సుమారు రెండున్నర గంటల పాటు కొనసాగింది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, కూటమి పక్షాల మధ్య సమన్వయం, భవిష్యత్ కార్యాచరణ వంటి అనేక కీలక అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు.ప్రధానంగా, వైసీపీ అనుసరిస్తున్న వైఖరి పైనే ఈ సమావేశంలో ఎక్కువగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కుల రాజకీయాలను రెచ్చగొట్టడం ద్వారా వైసీపీ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని, ఆ పార్టీ పన్నుతున్న వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కో వాలని ఇరువురు నేతలు నిర్ణయించుకున్నారు. వైసీపీ ట్రాప్‌లో పడకుండా కూటమి శ్రేణులను అప్రమత్తం చేసేందుకు ఉమ్మడి వ్యూహంతో ముందుకు సాగాలని తీర్మానించుకున్నారు. క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన కార్యకర్తల మధ్య వైసీపీ చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తోందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఇరువురు నేతలు ఓ అభిప్రాయానికి వచ్చారు. ఈ భేటీలో రాజకీయ అంశాలతో పాటు పరిపాలనాపరమైన విషయాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. త్వరలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాల భర్తీపై నేతలు ప్రాథమికంగా చర్చించినట్లు సమాచారం. అలాగే, చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని కూడా నిర్ణయించినట్లు తెలుస్తోంది. వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్లతో పాటు డైరెక్టర్ల నియామకంపై కూడా సమాలోచనలు జరిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య క్షేత్రస్థాయిలో సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సమావేశంలో అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తిరుమల లడ్డూ ప్రసాదం వంటి అంశాలపై వైసీపీ సోషల్ మీడియాలో చేస్తున్న విష ప్రచారాన్ని

- మిగతా 2లో



## ఆ విషయం తెలియని వాళ్లు నాకు క్యాన్సర్ అని రాశారు

- క్యాన్సర్‌పై అవగాహన పెంచాలని మెగాస్టార్ పిలుపు
- నిర్లక్ష్యం వల్లే ముప్పు.. ముందస్తు గుర్తింపుతోనే రక్షణ
- తనకు జరిగిన కోలనోస్కోపీ టెస్టుపై ఆసక్తికర వ్యాఖ్యలు
- అవగాహన కోసం షార్ట్ ఫిలిమ్స్ తీస్తానన్న చిరంజీవి

- మిగతా 2లో

## రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోంది



- అంబటి రాంబాబు ఇంటికి వెళ్లిన జగన్... కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం
- మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన జగన్
- మూడేళ్లలో తిరిగి అధికారంలోకి వస్తామని కూటమికి ఘాటు హెచ్చరిక
- టీడీపీ శ్రేణుల దాడిలో ధ్వంసమైన అంబటి ఇంటిని, వాహనాలను పరిశీలన
- తిరుమల నెయ్యి వివాదంపై స్పందిస్తూ చంద్రబాబుపై విమర్శలు

**పెన్ పవర్ డెస్క్:** గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోయిందని, జంగిల్ రాజ్ నడుస్తోందని జగన్ తీవ్రంగా విమర్శించారు. దాడులు చేసిన వారిని వదిలేసి, బాధితులపైనే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నాడు గుంటూరు పర్యటనలో భాగంగా, ఇటీవల దాడికి గురైన అంబటి నివాసానికి వెళ్లిన జగన్, ధ్వంసమైన ఇంటిని, వాహనాలను పరిశీలించారు. గుడి నుంచి వస్తున్న అంబటిపె

- మిగతా 2లో



## మాకంటే వారి వద్దే శక్తిమంతమైన ఆయుధాలు

- బలూచ్ తిరుగుబాటుదారుల వద్ద అమెరికన్ అడ్వాన్స్‌డ్ ఆయుధాలు ఉన్నాయి
- బలూచ్ తిరుగుబాటుదారుల వద్ద ఉన్న ఆయుధాలు తమ సైన్యంలో కూడా లేవన్న ఆసిఫ్
- ఈ ఆయుధాలు వారికి ఎక్కడి నుంచి వస్తున్నాయన్న పాక్ రక్షణ మంత్రి
- వీరిపై పాక్ సైన్యం పూర్తి స్థాయిలో దాడి చేస్తుందని వెల్లడి

- మిగతా 2లో



## పవన్ ఆంధ్రాలో రాజకీయాలు చేసుకోవాలి..

### ఇక్కడ ఆయన మాట విని ఓటేసే వారు లేరు: మహేశ్ గౌడ్

- తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరపున పవన్ ప్రచారం చేస్తారంటూ వార్తలు
- పవన్ తెలంగాణ వ్యతిరేకి అని ఆరోపించిన మహేశ్ గౌడ్
- పవన్‌ను బీజేపీ నేతలు 'భిక్షాం దేహీ' అని అడిగారంటూ ఎద్దేవా

- మిగతా 2లో

## 2.5 కోట్ల ఆధార్ కార్డులను డీయాక్టివేట్ చేసిన కేంద్రం

- గుర్తింపు మోసాలను అరికట్టేందుకు కేంద్రం చర్యలు
- దేశవ్యాప్తంగా మరణించిన 2.5 కోట్ల మంది ఆధార్ నంబర్ల రద్దు
- పార్లమెంటులో వెల్లడించిన కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద
- ఆధార్ భద్రతకు బయోమెట్రిక్ లాక్, ఫేస్ అథెంటికేషన్ ఫీచర్లు
- డేటాబేస్ శుద్ధీకరణలో భాగంగా యూఐడీఏఐ ఈ నిర్ణయం

- మిగతా 2లో




## ఎన్‌హెచ్ఆర్‌సీని ఆశ్రయించిన వైసీపీ

- ఏపీలో తమ నేతలపై దాడులంటూ ఎన్‌హెచ్ఆర్‌సీకి ఫిర్యాదు
- మాజీ మంత్రుల ఇళ్లపై దాడులు, దళిత కార్యకర్త హత్యపై విచారణకు విజ్ఞప్తి
- రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, రాజ్యాంగ వ్యవస్థ బలహీనపడిందని ఆరోపణ
- తమ ఫిర్యాదుపై కమిషన్ సానుకూలంగా స్పందించిందని తెలిపిన వైసీపీ నేతలు
- ఏపీకి నిజనిర్ధారణ కమిటీని పంపే అవకాశం ఉందని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్‌లో తమ పార్టీ నేతల ఇళ్లపై జరిగిన దాడులు, ఒక దళిత కార్యకర్త హత్య ఘటనలపై వైసీపీ జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సీ)ని ఆశ్రయించింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని, మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ సమగ్ర విచారణ జరపాలని కోరింది. బుధవారం నాడు ఢిల్లీలో వైసీపీ బృందం ఎన్‌హెచ్ఆర్‌సీ ఛైర్‌పర్సన్ జస్టిస్ వి. రామసుబ్రమణియన్‌ను

- మిగతా 2లో





## ప్రభుత్వాలు శాశ్వతం కాదు

### రాజ్యసభలో కమల్ హాసన్ తొలి ప్రసంగం

- రాజ్యసభలో తొలిసారి ప్రసంగించిన నటుడు, ఎంపీ కమల్ హాసన్
- సినిమా ద్వారానే తాను పార్లమెంటుకు వచ్చానని వెల్లడి
- ఏ ప్రభుత్వమూ శాశ్వతం కాదని, అధికారం అశాశ్వతమని వ్యాఖ్య
- ద్రావిడ నేతలు పెరియార్, అన్నాదురైలను గుర్తు చేసుకున్న కమల్
- ప్రగతిశీల ప్రజాస్వామ్యంతో యువత ఎదగాలని పిలుపు

ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (వీచీవీ) అధినేత కమల్ హాసన్ రాజ్యసభలో తన తొలి ప్రసంగంతో ఆకట్టుకున్నారు. బుధవారం నాడు బడ్జెట్ సమావేశాల్లో

- మిగతా 2లో



## వెనుకబడిన వర్గాలను మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దాలి

- ఆదరణ-3 ద్వారా కులవృత్తులకు ఆధునిక పరికరాల పంపిణీకి చర్యలు
- రూ.60 కోట్ల సాస్కీ నిధులతో బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం
- బీసీ హాస్టళ్లలో మార్చిలోగా ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు నిర్ణయం
- 6 జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్

- మిగతా 2లో

వెనుకబడిన వర్గాలను (బీసీ) కేవలం సంక్షేమ లబ్ధిదారులుగా పరిమితం చేయకుండా, వారిని సూక్ష్మ పారిశ్రామికవేత్తలుగా (మైక్రో ఎంట్రప్రె న్యూర్లు), ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కులవృత్తుల వారికి ఆధునిక సాంకేతికతను అందించే లక్ష్యంతో 'ఆదరణ-3' పథకం ద్వారా ఆధునిక పనిముట్లను పంపిణీ చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. విద్యా రంగంలో బీసీ విద్యార్థులకు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పించడంపై

## తెలుగు రాష్ట్రాల్లో భారీగా ఎయిడ్స్ మరణాలు..




### ఐటీ రంగంలో విస్తరిస్తున్న హెచ్ఐవీ

- 2020-24 మధ్య కాలంలో ఎయిడ్స్ కారణంగా దేశ వ్యాప్తంగా 1.81 లక్షల మంది మృతి
- ఏపీలో 32,642 మంది... తెలంగాణలో 11,498 మంది మృతి
- విదేశీ తరహా జీవనశైలి వల్ల ఐటీ రంగంలో విస్తరిస్తున్న వైరస్

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# సామాన్యుడికి అభయం లేని బడ్జెట్!

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దీర్ఘకాలిక ప్రణాళికల్ని చూపిస్తూ.. 'సామాన్యులను ప్రస్తుతానికి ఇలాగే సర్దుకోండి' అన్నట్టు ఉంది. ఆర్థిక సర్వే ప్రకారం దేశ ఆర్థిక వ్యవస్థ నిలకడగా, పటిష్టంగా ఉంది. కనుక ఆ ప్రభావంతో బడ్జెట్‌లో ప్రజలకు నేరుగా మంచి ప్రయోజనాలు ఉండొచ్చని ఆశించిన వారికి భంగపాటు అయింది. ఈసారి ద్రవ్యలోటుని అదుపులో ఉంచడం, రానున్న రోజుల్లో స్థూల ఆర్థిక వ్యవస్థను బలీయంగా ఉంచడానికి ప్రయత్నించడమన్నవి ప్రాధాన్యతలుగా మారి, సంక్షేమం, ఆర్థిక సమానత్వంతో కూడిన వృద్ధి అన్నవి వెనక బడ్డాయి.. జన సామాన్యానికి కొత్త పథకాలు, అభయం ఇచ్చే హామీలు, కేటాయింపులు లేవు.. దేశీయ మౌలిక వసతులు ఏర్పాటు, పరిశ్రమలకు ఊతం కల్పిస్తూ మూలధన వ్యయం పెంచుతున్నట్లు ప్రకటించారు.. ఆ దిశగా 12 లక్షల కోట్లు ప్రతిపాదన చెయడం ఇదే మొదటిసారి.. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం బాగుంది. కానీ ఎగుమతుల విషయంలో ప్రపంచ పరిణామాల మధ్య ఎంతమేరకు వర్కవుట్ అవుతుందో చూడాలి. బడ్జెట్‌లో తలపెట్టిన హై స్పీడ్ కారిడార్లు, ఖనిజ కారిడార్లు, పర్యాటక రంగంపై ఫోకస్ ద్వారా అవి తెచ్చే లాభాలకు, పరోక్షంగా వాటివల్ల ప్రజలకు, పర్యావరణానికి, హక్కులకు కలిగే నష్టాలతో బేరీజు వేసి వాస్తవ స్థితిని చూడాల్సి ఉంటుంది. విద్యా, నైపుణ్య రంగాలకు కేటాయింపులు బాగానే ఉన్నా, భవిష్యత్‌ని, ఉపాధిలేమి, నిరుద్యోగితని దృష్టిలో పెట్టుకుంటే ఇంకా చాలా అవసరం. విద్యా వైద్య రంగాలకు కేటాయింపులు అవసరమైన స్థాయిలో లేవు.. బడుగు వర్గాల సంక్షేమం కూడా ఆశించిన స్థాయిలో కేటాయింపులను నోచుకోలేదు.. రాష్ట్రాలకు పన్నుల్లో వాటా పెంచాల్సింది. సంపన్నులకు కొంచెం బాధ్యత పెంచి, సామాన్యులకు కొంచెం భారం తగ్గిస్తే దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా మంచి జరిగేది. మొత్తానికి త్రీడీ కళ్లద్దాలతో చూస్తే దారి చివర నున్నటి భవనం. కానీ నడవ దానికి మాత్రం గతుకుల రోడ్డు ఉన్నట్టుంది.

# వెనుకబడిన వర్గాలను మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దాలి

- మొదటి పేజి తరువాయి

సమీక్షలో ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో రూ.60 కోట్ల సాస్కీ నిధులతో కొత్తగా బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణాన్ని చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే ఉన్న 814 బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు రూ.17 కోట్ల వ్యయంతో మార్చిలోగా ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. హాస్టళ్లలో పారిశుధ్యం, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని, అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

విద్యార్థుల ఆరోగ్యం, విద్యాబోధన వంటి అన్ని అంశాల్లోనూ ఉత్తమ పద్ధతులను (బెస్ట్ ప్రాక్టీసెస్) అనుసరించాలని సూచించారు. విద్యార్థుల విద్యాపరమైన పురోగతిని పర్యవేక్షించేందుకు వీలుగా అపార్ (ఁూూ=) ఐడీలను నమోదు చేసి, అనుసంధానం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణ దశలో ఉన్న బీసీ భవనాల పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో నడుస్తున్న 6 రెసిడెన్షియల్ పాఠశాలలను జూనియర్ కళాశాలల స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు. రాబోయే రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఒక బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేసే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. బీసీ స్టడీ సర్కిళ్లను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని, కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, వారికి ప్రయోజనం చేకూరేలా పథకాలు రూపొందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# ఆ విషయం తెలియని వాళ్లు నాకు క్యాన్సర్ అని రాశారు

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో జరిగిన ఓ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్యాన్సర్‌పై అవగాహన, ముందస్తు గుర్తింపు ప్రాధాన్యత గురించి మాట్లాడుతూ, కొన్ని కీలకమైన వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. క్యాన్సర్‌పై పోరాటాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తన ఆరోగ్యం గురించి ఓ ఆసక్తికర విషయాన్ని చిరంజీవి వెల్లడించారు. తాను ఎంతో ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తానని, అయినా ముందుజాగ్రత్తగా కోలనోస్కోపీ పరీక్ష చేయించుకున్నానని తెలిపారు. ఆ పరీక్షలో నాన్-క్యాన్సరస్ పాలిప్స్ (అశీఅ-ఝఅఎవతీశీబం జూశీశ్రీఎజూం) కనపడటంతో వాటిని తొలగించారని చెప్పారు. అయితే, దీనిపై అవగాహన లేని కొందరు జర్నలిస్టులు తనకు క్యాన్సర్ వచ్చిందని, దాని నుంచి బయటపడ్డానని రాశారని, అది వాస్తవం కాదని స్పష్టం చేశారు. క్యాన్సర్‌గా మారే చిన్న అవకాశాన్ని కూడా తీసుకోకూడదనే ఉద్దేశంతోనే ఆ పరీక్ష చేయించుకున్నానని అన్నారు. అలాగే, తాను క్రమం తప్పకుండా పీఎస్ఏ (ూూూ) వంటి పరీక్షలు చేయించుకుంటూ ఉంటానని తెలిపారు. శరీరం చెప్పే మాటను వినాలని, 'నాకు రాదులే' అనే నిర్లక్ష్యం పనికిరాదని చిరంజీవి గట్టిగా చెప్పారు. తన స్నేహితుడు ఒకరు లంగ్ క్యాన్సర్ బారిన పడినా, తొలిదశలోనే గుర్తించడం వల్ల చికిత్సతో బయటపడి గత పదేళ్లుగా ఆరోగ్యంగా జీవిస్తున్నారని ఉదహరించారు. జీవనశైలి, వాతావరణం, వంశపారంపర్య కారణాల వల్ల ఎవరికైనా క్యాన్సర్ రావొచ్చని, కానీ 90 శాతం కేసుల్లో తొలిదశలో గుర్తిస్తే నయం చేయవచ్చని వివరించారు.

ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై దృష్టి సారించాలని చిరంజీవి కోరారు. 9 నుంచి 14 ఏళ్లలోపు బాలికలకు హెచ్‌పీవీ (నూం) వ్యాక్సిన్ వేయిస్తే, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (ఛవతీఙఱషశ్రీ ఝఅఛవతీ) బారిన పడకుండా 100 శాతం రక్షించవచ్చని వైద్యులు చెబుతున్నారని గుర్తుచేశారు. 45 ఏళ్లలోపు మహిళలు కూడా ఈ వ్యాక్సిన్ తీసుకోవడం మంచిదని సూచించారు. తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా గర్భాశయ సంబంధిత సమస్యలను కూడా ముందుగానే గుర్తించవచ్చని ఆయన అన్నారు. భారత్‌లో ప్రతి సంవత్సరం 14 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని, ప్రతి నిమిషానికి ముగ్గురు ఈ వ్యాధి బారిన పడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చాలంటే పోలియో, మశూచి నిర్మూలన తరహాలో క్యాన్సర్‌పై కూడా ఒక ఉద్యమంలా పోరాడాలని పిలుపునిచ్చారు. పొగాకు, ధూమపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు. క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు తనవంతు బాధ్యతగా భవిష్యత్తులో షార్ట్ ఫిలిమ్స్ నిర్మించడానికి సిద్ధంగా ఉన్నానని చిరంజీవి ప్రకటించారు. ప్రఖ్యాత క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని కలిసిన కొద్దిరోజులకే కిమ్స్ నుంచి ఆహ్వానం రావడం దైవ సంకల్పంగా భావించానని, అందుకే వెంటనే అంగీకరించానని తెలిపారు.

# పవన్ ఆంధ్రాలో రాజకీయాలు చేసుకోవాలి..

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పవన్ ఒక ఆంధ్ర నాయకుడని, ఆయన తెలంగాణ వ్యతిరేకి అని ఘాటుగా వ్యాఖ్యానించారు. పవన్ తన రాజకీయాలను ఆంధ్రాలోనే చేసుకోవాలని, తెలంగాణలో ఆయన ప్రచారం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా పవన్ కల్యాణ్ ప్రచారం చేస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహేశ్ గౌడ్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. "బీజేపీ నేతలు పవన్ కల్యాణ్‌ను భిక్షాం దేహీ అని అడిగారు" అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారని, అలాంటి వ్యక్తి మాటలు విని ఇక్కడి ప్రజలు ఓట్లు వేయరని అన్నారు. ఆయన మాటలను ఎవరూ విశ్వసించరని, ఆయన ప్రభావం తెలంగాణ రాజకీయాలపై శూన్యమని స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోంది

- మొదటి పేజి తరువాయి

టీడీపీ కార్యకర్తలు కర్రలు, రాడ్లతో దాడి చేశారని, పోలీసుల సమక్షంలోనే కార్లను పగలగొట్టారని ఆరోపించారు. బాధితుడైన అంబటిని అరెస్ట్ చేసి, దాడి చేసిన వారికి స్టేషన్ బెయిల్ ఇవ్వడం దారుణమని అన్నారు.

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, "ఇలాంటి దాడులతో వైసీపీ నాయకులను భయపెట్టగలమనుకుంటే మీ అంత మూర్ఖుడు లేడు. ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదు. మూడేళ్లలో మా ప్రభుత్వం వస్తుంది. అప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తాం" అంటూ చంద్రబాబు ప్రభుత్వానికి ఘాటు వార్నింగ్ ఇచ్చారు. చేసిన తప్పులకు చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లెక్కలు చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం తిరుమల నెయ్యి వివాదంపై కూడా జగన్ స్పందించారు. నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని ల్యాబ్ నివేదికలు స్పష్టం చేశాయని, కేవలం తిరుమల ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే చంద్రబాబు కుట్రపూరితంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

# 2.5 కోట్ల ఆధార్ కార్డులను డీయాక్టివేట్ చేసిన కేంద్రం

గుర్తింపు మోసాలను అరికట్టే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. దేశవ్యాప్తంగా మరణించిన 2.5 కోట్లకు పైగా వ్యక్తుల ఆధార్ నంబర్లను డీయాక్టివేట్ చేసినట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద బుధవారం పార్లమెంటుకు తెలిపారు. ఆధార్ డేటాబేస్ కచ్చితత్వాన్ని, సమగ్రతను కాపాడేందుకు దేశవ్యాప్తంగా చేపట్టిన శుద్ధీకరణ కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థ అయిన ఆధార్ సుమారు 134 కోట్ల మంది వినియోగదారులను కలిగి ఉంది. మరణించిన వారి ఆధార్ నంబర్లను దుర్వినియోగం చేసి సంక్షేమ పథకాలను పొందడం, ఇతర మోసాలకు పాల్పడటం వంటివి నిరోధించడానికి ఈ డీయాక్టివేషన్ ప్రక్రియ చాలా అవసరమని మంత్రి పేర్కొన్నారు.

ఆధార్ దుర్వినియోగాన్ని తగ్గించడానికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఖ×ణూూ×) అనేక భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు జితిన్ ప్రసాద తెలిపారు. ఇందులో భాగంగా వినియోగదారులు తమ బయోమెట్రిక్స్‌ను లాక్/అన్‌లాక్ చేసుకునే సదుపాయం, లావాదేవీల సమయంలో లబ్ధిదారు భౌతికంగా ఉన్నట్లు నిర్ధారించే 'లైవ్‌నెస్ డిటెక్షన్' ఫీచర్‌తో కూడిన ఫేస్ అథెంటికేషన్, ఆధార్ సెక్యూర్ క్యూఆర్ కోడ్, ఆఫ్‌లైన్ ఈ-కేవైసీ వంటివి అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. వినియోగదారుల ప్రధాన బయోమెట్రిక్ సమాచారాన్ని యూఐడీఏఐ ఎవరితోనూ పంచుకోదని, డేటాను ఎన్‌క్రిప్టెడ్ ఫార్మాట్‌లో భద్రపరచడం తప్పనిసరి చేసిందని ఆయన స్పష్టం చేశారు.

# మాకంటే వారి వద్దే శక్తిమంతమైన ఆయుధాలు

పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ బలూచిస్థాన్‌లో జరుగుతున్న తిరుగుబాటు దాడులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) తిరుగుబాటుదారుల దగ్గర అమెరికన్ అడ్వాన్స్‌డ్ ఆయుధాలు ఉన్నాయని, అవి పాక్ సైన్యంలో కూడా లేవని ఆయన జాతీయ అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ఆసిఫ్ మాట్లాడుతూ, తిరుగుబాటుదారుల దగ్గర ఒక్కొక్కటి రూ.20 లక్షల విలువైన రైఫిల్స్, 4,0005,000ల డాలర్ల విలువైన థర్మల్ వెపన్ సైట్స్, నైట్ విజన్ డివైసెస్ ఉన్నాయని వెల్లడించారు. "ఇలాంటి రైఫిల్ మన సైన్యంలో లేదు. ఈ అమెరికన్ ఆయుధాలు వారికి ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఎవరు డబ్బు చెల్లిస్తున్నారు?" అని ఆయన ప్రశ్నించారు. బలూచ్ తిరుగుబాటుదారుల నాయకత్వం ఆఫ్ఘనిస్థాన్‌లో ఉందని, అక్కడి నుంచే తిరుగుబాటుదారులకు మద్దతు అందుతోందని ఆసిఫ్ ఆరోపించారు. బలూచిస్థాన్ ప్రావిన్స్ పరిమాణం పెద్దది కావడం, తిరుగుబాటుదారులు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ఉపయోగించడం వల్ల భద్రతా బలగాలు కష్టపడుతున్నాయని ఆయన ఒప్పుకున్నారు. పాకిస్థానీ పంజాబీలను బీఎల్ఏ టార్గెట్ చేస్తోందని ఆసిఫ్ తెలిపారు. "వీరితో చర్చలు జరపలేము. పాక్ సైన్యం పూర్తి స్థాయిలో వారిపై దాడి చేస్తుంది" అని హెచ్చరించారు.

# ప్రభుత్వాలు శాశ్వతం కాదు

- మొదటి పేజి తరువాయి

భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. ఏ ప్రభుత్వమూ శాశ్వతం కాదని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. "వివిధ రంగాలకు చెందిన వారు తమ ప్రజల తరపున మాట్లాడేందుకు ఈ సభలోకి ప్రవేశించడానికి అనేక ద్వారాలు తెరుచుకుంటాయి. నాకు మాత్రం సినిమా ద్వారా ఆ ద్వారం తెరుచుకుంది" అని కమల్ హాసన్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తనకు మద్దతిచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పెరియార్, సి.ఎన్. అన్నాదురై, మహాత్మా గాంధీ వంటి మహనీయుల ప్రభావం తన ఆలోచనలు, రాజకీయాలపై ఉందని పేర్కొన్నారు.

"మా భాష, సంస్కృతి, హక్కులపై ఎలాంటి దాడి జరిగినా ఎదుర్కోవాలని నేర్పిన సి.ఎన్. అన్నాదురై నాకు తమిళాన్ని పరిచయం చేశారు" అని కమల్ గుర్తుచేసుకున్నారు. ప్రజాస్వామ్యంపై మాట్లాడుతూ, "ఈ ప్రజాస్వామ్య రథం భేదాభిప్రాయాలను అధిగమించి ముందుకు సాగాలి కానీ, ప్రజలను అణచివేయకూడదు. దానిని మేము అనుమతించం" అని హెచ్చరించారు.

ప్రపంచ చరిత్రలో ఏ ప్రభుత్వమూ శాశ్వతంగా నిలవలేదని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అందుకు అతీతం కాదని స్పష్టం చేశారు. "పిల్లలు గమనిస్తున్నారు, జెన్-జీ తరం చూస్తోంది. ఎదుగుతున్న ప్రగతిశీల ప్రజాస్వామ్యంతో పాటు వారిని కూడా ఎదగనివ్వండి. అప్పుడే రేపటి భవిష్యత్తు మనదవుతుంది" అని యువతకు పిలుపునిచ్చారు. కమల్ హాసన్ ప్రసంగానికి సభ్యుల నుంచి మంచి స్పందన లభించింది.

# ఎన్‌హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించిన వైసీపీ

- మొదటి పేజి తరువాయి

కలిసి ఫిర్యాదు అందజేసింది. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఇళ్లపై జరిగిన దాడులతో పాటు, దళిత కార్యకర్త హత్యకు సంబంధించిన వివరాలను కమిషన్‌కు సమర్పించింది. టీడీపీ శ్రేణులు పథకం ప్రకారమే ఈ దాడులకు పాల్పడ్డాయని, ప్రతిపక్ష నేతలను భౌతికంగా అంతమొందించే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను ఆధారాలుగా అందజేశారు.

సమావేశం అనంతరం వైసీపీ నేతలు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగాయని, మాజీ మంత్రులపై పెట్రోల్ బాంబులతో దాడికి యత్నించారని మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆవేదన వ్యక్తం చేశారు. దాడులు జరుగుతున్న సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని, రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ బలహీనపడిందని ఆదిమూలపు సురేష్ విమర్శించారు. కొందరు నేతలు రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు.

తమ ఫిర్యాదుపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఛైర్‌పర్సన్ సానుకూలంగా స్పందించారని వైసీపీ నేతలు తెలిపారు. ఏపీ డీజీపీ నుంచి నివేదిక కోరడంతో పాటు, వాస్తవాలను తెలుసుకునేందుకు ఒక నిజనిర్ధారణ బృందాన్ని రాష్ట్రానికి పంపే అవకాశం ఉందని వారు వెల్లడించారు. ఈ బృందంలో ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి, గురుమూర్తి, మాజీ మంత్రులు తదితరులు ఉన్నారు. హత్యకు గురైన దళిత కార్యకర్త సల్మాన్ సోదరుడు కూడా తమ గ్రామంలో శాంతిని కాపాడాలని కమిషన్‌ను కోరారు.

# తెలుగు రాష్ట్రాల్లో భారీగా ఎయిడ్స్ మరణాలు..

ఏపీ, తెలంగాణల్లో ఎయిడ్స్ మరణాలు ఆందోళనకర స్థాయిలో ఉన్నాయి. గత ఐదేళ్లలో హెచ్ఐవీ బారిన పడి మరణించిన వారి సంఖ్య ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గణాంకాల ప్రకారం... 2020-2024 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా 1.81 లక్షల మంది హెచ్ఐవీ కారణంగా చనిపోయారు. వీరిలో తెలుగు రాష్ట్రాల్లో మరణించిన వారి సంఖ్య 44,140గా ఉంది.

ఏపీలో 32,642 మంది చనిపోగా... తెలంగాణలో 11,498 మంది మృతి చెందారు. మరో షాకింగ్ విషయం ఏమిటంటే... ఐటీ రంగంలో హెచ్ఐవీ వైరస్ విస్తృతంగా వ్యాపిస్తోంది. ఈ విషయాన్ని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ వ్యవస్థ వెల్లడించింది. విదేశీ తరహా జీవనశైలికి అలవాటు పడటం ఐటీ రంగంలో హెఐవీ వ్యాప్తి కావడానికి కారణమవుతోందని తెలిపింది. ఈ రంగంలో హెచ్ఐవీ పరీక్షల సంఖ్యలను పెంచాల్సి ఉందని సూచించింది.

# ముగిసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ భేటీ

- మొదటి పేజి తరువాయి

సమష్టిగా తిప్పికొట్టాలని, ఇందుకోసం కూటమిలోని మూడు పార్టీల నేతలు కలిసి ఉమ్మడి మీడియా సమావేశాలు నిర్వహించాలని పవన్ సూచించినట్లు సమాచారం. రాబోయే 15 ఏళ్లు కూటమే అధికారంలో కొనసాగేలా పటిష్టమైన భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలనే దిశగా కూడా వీరి మధ్య చర్చలు సాగినట్లు తెలుస్తోంది. నిన్న కేబినెట్ భేటీకి ముందు

చంద్రబాబు, పవన్ క్లుప్తంగా మాట్లాడుకున్నప్పటికీ, అన్ని అంశాలపై విపులంగా చర్చించేందుకు ఈరోజు ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

# రైతులు పంట నమోదు చేసుకోవాలి

## ఏవో షేక్ .మహమ్మద్




**పెన్ పవర్ ,కంభం ఫిబ్రవరి 4:**

రైతులు ఈనెల25వ తేదీ లోపు పంట నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహమ్మద్ తెలిపారు . కంభం మండలంలోని కందులాపురం రావిపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో షేక్ మహమ్మద్ మాట్లాడుతూ రైతు సోదరులు పంట నమోదు మొబైల్ ద్వారా సొంతంగా చేసుకోవచ్చని ఎలా నమోదు చేసుకోవాలో రైతులకు వివరించారు. రైతుల ఫోన్లు లో డౌన్లోడ్ చేయించి చూయించారు. అలాగే రబీ సీజన్లో సాగుచేసిన పంటలను ఈనెల 25 లోపు క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని. రైతులు తమ పంట ఉత్పత్తులను ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవాలంటే కచ్చితంగా ఈ పంటలో నమోదు చేసుకొని ఉండాలని తెలియజేశారు కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# సగిలేరు రైల్వే బ్రిడ్జి వద్ద అనుమానాస్పద మృతి!!



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 4**

గిద్దలూరు పట్టణంలో నంద్యాల గిద్దలూరు రోడ్డులోని సగిలేరు రైల్వే బ్రిడ్జి కింద ఒక వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్న ఘటన వెలుగులోకి వచ్చింది. బుధవారం ఉదయం రైల్వే ట్రాక్ తనిఖీ చేస్తూ వెళున్న ట్రాక్మన్--కీమెన్ మద్దిలేటి, రైల్వే బ్రిడ్జి కింద ఒక వ్యక్తి మృతదేహాన్ని గమనించి. వెంటనే ఆయన ఈ విషయాన్ని స్థానిక రైల్వే పోలీస్ సిబ్బందికి తెలియజేశారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదని అధికారులు తెలిపారు. మృతునికి సంబంధించిన బంధువులు ఎవరికైనా సమాచారం ఉంటే వెంటనే రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.

## గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ గారిని కలిసిన ఆల్ ఇండియా పోలీస్ సహాయోగ్ సభ్యుడు రవిచంద్ర




**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 4**

గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ ని ఆల్ ఇండియా పోలీసు సహాయోగ్ సభ్యుడు రవిచంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ సంస్థ యొక్క సేవలను ఆయనకు విన్నవించారు. పోలీసుల సహాయకులుగా చేస్తున్న కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తామని రవిచంద్ర తెలిపారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ, మహిళలు , పిల్లల భద్రత, ట్రాఫిక్ నియమాలు, సామాజిక సేవ సహకారం, యువతకు మార్గదర్శకం వంటి అంశాలలో పాలుపంచుకొని నేరాల నియంత్రణకు కృషి చేస్తామని రవిచంద్ర అన్నారు. పోలీసు వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# సమ్మెనోటీసు ఇచ్చిన వివోఏలు

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 4**

ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నామని గిద్దలూరు ఏపీఎం కు వివోఏలు. సమ్మె నోటీసుఇచ్చారు. కార్మికులను బానిసలుగా మారుస్తూ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక చట్టాలు యధావిధిగా అమలు చేయాలని, వివో ఎల్ కు ఉద్యోగ భద్రత ,కనీస వేతనం, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, హెచ్ఆర్ పాలసీ, అక్రమంగా తొలగించిన విధుల్లోకి చేర్చుకోవాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న జాతీయ సమ్మెలో గిద్దలూరు మండలంలో ఉన్న వివోఏ లందరూ పాల్గొంటున్నారని గిద్దలూరు ఏపిఎం కు సమ్మె నోటీస్ ఇచ్చారు. కార్యక్రమంలో విఓఏల సంఘం నాయకులు ఏ నాగలక్ష్మి, పి గంగాదేవి, కే భవాని, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నకు విశేష స్పందన

## ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ -డాక్టర్ పుండరీకాక్షరావు

**సి ఎస్ పురం , పెన్ పవర్ ఫిబ్రవరి 4**

మండలంలోని ముండ్లపాడు గ్రామంలో బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం మరియు అవగాహన సదస్సును విజయవంతంగా నిర్వహించారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో అరివేముల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ పుండరీకాక్షరావు పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారుఈ సందర్భంగా డాక్టర్ పుండరీకాక్షరావు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం ద్వారా అనేక దీర్ఘకాలిక మరియు సాధారణ ఆరోగ్య సమస్యలకు సహజసిద్ధమైన చికిత్స అందించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలల్లో ప్రతి అనారోగ్య సమస్యకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. రోజూ మనం తీసుకునే ఆహారం, జీవనశైలి సక్రమంగా ఉంటే చాలా వ్యాధులను ముందే నివారించుకోవచ్చని, ముఖ్యంగా కీళ్ల నొప్పులు, షుగర్, బీపీ వంటి సమస్యలకు ఆహార నియమాలు ఎంతో కీలకమని వివరించారు.శిబిరంలో డి.టి.పల్లి మరియు ముండ్లపాడు గ్రామాలకు చెందిన మొత్తం 84 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో కీళ్ల నొప్పులు, నడుము నొప్పులు, తలనొప్పులు,




షుగర్, బీపీ వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఆయుర్వేద చికిత్సపై సలహాలు ఇచ్చి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు దగ్గు, జలుబు, అలెర్జీ వంటి సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులు అందజేశారు.ఈ వైద్య శిబిరానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై సేవలు కొందరు ఉచితంగా వైద్య పరీక్షలు మందులు అందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఇలాంటి ఆయుర్వేద శిబిరాలను



భవిష్యత్తులో కూడా కొనసాగించాలని గ్రామస్తులు కోరారు ఈ కార్యక్రమం గ్రామంలో ఆరోగ్యం పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పలువురు అభిప్రాయ వ్యక్తం చేశారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నయ్య, ఉపాధ్యాయులు నన్నసాని గాంధీ, పాఠశాల చైర్మన్ తోట నారాయణ, వెంకట కొండారెడ్డి, మోసే, పులి రామిరెడ్డి, నారపరెడ్డి మాలకొండ రెడ్డి, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఛలో పోతిరెడ్డిపాడు' గోడ పత్రికను ఆవిష్కరించిన దద్దాల




**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 4**

వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధన కోసం, రాయలసీమకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా రోజు ఉదయం 10 గంటలకు నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గంలోని పోతిరెడ్డిపాడు గ్రామం వద్ద నిర్వహిస్తున్న బహిరంగ సభకు సంబంధించిన ఛలో పోతిరెడ్డిపాడు గోడ పత్రికను పార్టీ నాయకులు, కార్యకర్తలు తో కలిసి స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో బుధవారం నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు ఆవిష్కరించారు. చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కలిసి కుమ్మక్కై రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకుంటూ రైతులకు సాగు, త్రాగు నీటిని దూరం చేస్తున్నారని దద్దాల ఆరోపించారు. కావున ఈ బహిరంగ సభకు కనిగిరి నియోజకవర్గం నుండి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని దద్దాల పిలుపునిచ్చారు. ఉదయం 7 గంటలకు పార్టీ కార్యాలయం నుండి బయలుదేరుతున్నట్లు దద్దలా నారాయణ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి, ఓకే రెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, తమ్మనేని సుజాత, రామనబోయిన శ్రీనివాసులు, పోలక సిద్ధారెడ్డి,ఎర్రబల్లి దేవరాజు, మల్లెల యాకోబు, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, అయిమల్ల నాగమణి,బత్తుల మాలి,పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, బచ్చు వెంగళరావు గుప్తా,షేక్ రహీం భాష, షేక్ ఖాసిం వలి, షేక్ షరీఫ్, మూలే రాజశేఖర్ రెడ్డి,కంటు గురవయ్య, పలుకూరి భాస్కర్ ,మూలే యోగిరెడ్డి, సంగు వెంకటేశ్వర్ రెడ్డి, కసిరెడ్డి రామసుబ్బారెడ్డి , గోడి నారాయణరెడ్డి, కన్నెటి సుబ్బారెడ్డి, యాళ్ల కృష్ణారెడ్డి, షేక్ సకీల, మద్దిసెట్టి భారతీ, లక్ష్మి,వేముల రేష్మ, శెట్టిపల్లి కొండయ్య,షేక్ రెహమాన్, షేక్ నాగూర్ వలి, డబ్బుగొట్టు రవికుమార్,చిల్లా సాయి, దాసరి మాల్యాద్రి,పెరికల వెంకటేశ్వర్లు,షేక్ సన్నీ, దమ్ము వెంకటయ్య, ఏకుల వెంకట సుబ్బారెడ్డి, వంకదారీ రాజా,షేక్ షబ్బీర్, బలసాని యెహోషువ, షేక్ ఖాజా హుస్సేన్, ఎల్లయ్య,తిండి రాజా, అత్యాల ఇసాక్, కాసుల బాలయ్య, షేక్ ఖాదర్ జిలాని, తాతపూడి నాని, ఆంద్ర వెంకటరావు, కలుకూరి జైపాల్,మోర సుబ్బారెడ్డి, తిరుపతి రెడ్డి మారంరెడ్డి, సంగటి మహేందర్ రెడ్డి, తమ్మనేని కొండారెడ్డి, షేక్ రఫీ, జుటికె దేవసహాయం, ఎలిక శ్రీను, కాసుల బాల గురవయ్య, వేంపాటి మల్లికార్జున ,గంగులు మల్లెల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శక్తి యాప్ స్త్రీలకు రక్ష

**గిద్దలూరు, పెన్ పవర్,ఫిబ్రవరి 4**

రాష్ట్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శక్తి యాప్ మహిళల భద్రతకు, ఆపద సమయంలో వారి రక్షణకు ఎంతో మేలు చేస్తుందని రాచర్ల ఏఎస్సై కె. వెంకటేశ్వర్లు అన్నారు. డిఆర్డీఏ-వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో మహిళల సంక్షేమం కోసం అమలవుతున్న చట్టాల గురించి అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా శక్తి యాప్ పనితీరు గురించి డెమో నిర్వహించారు. ప్రయాణాల్లో లేదా ఇతర ప్రదేశాల్లో అనుకోని చిక్కుల్లో పడ్డ మహిళలు శక్తి యాప్ ను ఉపయోగిస్తే పోలీసుల నుంచి సాయం అందుతుందన్నారు. మహిళల హక్కులపై,వాటి సంరక్షణ కోసం అమలయ్యే చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఏ.పీ.ఎం కొత్తిమీర నరేష్, స్టేషన్ రైటర్ సురేష్, మహిళా కానిస్టేబుళ్లు ఎస్. పార్వతి,ఎం.నిర్మల వెలుగు సి.సి లు ఎన్.కృష్ణయ్య, పి. వెంకటయ్య,అకౌంటెంట్ రాజకుమారి గ్రామ సంఘాల సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నూరు శాతం రికవరీ లక్ష్యంగా పని చేయాలి: ఏపీఎం నరేష్**

రాచర్ల మండల పరిధి 30 గ్రామ సంఘాల్లో బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి,ఉన్నతి, సి.ఐ.ఎఫ్ వంటి పథకాల ద్వారా రుణాలు పొందిన



లబ్ధిదారుల నుంచి నూరు శాతం రికవరీ సాధించేలా వివోఏలు కృషి చేయాలని రాచర్ల మండల వెలుగు ఏపీఎం కొత్తిమీర నరేష్ అన్నారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలు జీవనోపాధుల ద్వారా తమ ఆర్థిక ప్రతిపత్తి పెంపొందేవిధంగా చూడాలన్నారు. అజీవక డేటా సేకరణ,అప్లోడ్ ప్రక్రియ పూర్తి చేయాలని, వి.పి.ఆర్.పి సర్వే కూడా పూర్తి చేయాలన్నారు. సమీక్షలో ఆయా క్లస్టర్ సిసి లు,వివోఏలు పాల్గొన్నారు.

# కెవియన్ఎల్ పాఠశాలలో వైభవంగా వార్షికోత్సవ వేడుకలు

## విద్య, క్రమశిక్షణ సాంస్కృతిక రంగాల్లో ఆదర్శంగా నిలుస్తున్న పాఠశాల

## వేడుకల్లో పాల్గొన్న ఎంఈఓ రాజాల కొండారెడ్డి




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 4**

మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో గల కదిరి వెంకటనర్సయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ (కెవియన్ఎల్) మరోసారి తన విశిష్టతను చాటుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోడా ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా, ఉత్సాహభరితంగా సాగాయి. విద్యతో పాటు సాంస్కృతిక విలువలను పెంపొందించే వేదికగా ఈ వేడుకలు నిలిచాయి.విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం, సంప్రదాయ నృత్యాలు, ఆధునిక నృత్యాలు, దేశభక్తి గీతాలు సభికులను మంత్రముగ్ధులను చేశాయి. సామాజిక అంశాలు, జాతీయ ఐక్యత, నైతిక విలువలపై రూపొందించిన నృత్య రూపకాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామీణ ప్రాంతంలో ఉండి కూడా నగర స్థాయి ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు, అతిథులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి రాజాల కొండారెడ్డి మాట్లాడుతూ, కెవియన్ఎల్ పాఠశాల స్థాపించిన నాటి నుంచి విద్యారంగంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుందని ప్రశంసించారు. ఇది కేవలం పాఠశాల మాత్రమే కాదు… విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాలయం. ఇక్కడి ఉపాధ్యాయుల కృషి, క్రమశిక్షణ, విద్యార్థుల ప్రతిభ అభినందనీయం" అని కొనియాడారు. గత సంవత్సరాల కంటే ఈ సంవత్సరం విద్యార్థులు మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని, తల్లిదండ్రుల కలలను నిజం చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని సూచించారు ప్రధానోపాధ్యాయులు బోడా ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా జీవన నైపుణ్యాలు నాయకత్వ లక్షణాలు నైతిక విలువలు టెంపుల్ దించే విధంగా బోధన జరుగుతుందని తెలిపారు ప్రతి విద్యార్థిలోనూ ప్రతిభను వెతికి తీయడమే ఉపాధ్యాయ బృందం లక్ష్యమని అందుకే ఈ పాఠశాల నిరంతరం ఉత్తమ ఫలితాలు సాధిస్తుందని పేర్కొన్నారు పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వ సహాయ సహకారాలతో పాటు కనిగిరి శాసనసభ్యులు కదిరి బాబురావు అలాగే గ్రామస్తులు సహకారం అందిస్తున్నారని అన్నారు ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్న ఉపాధ్యాయులను కొనియాడారు ఈ వేడుకల ద్వారా విద్య క్రమశిక్షణ సాంస్కృతిక ప్రతిభ కు చిరునామాగా నిలుస్తున్న పాఠశాల మరోసారి తన గొప్పతనాన్ని చాటుతూ అందరి ప్రశంసలు అందుకోవడం విశేషం ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు , గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

## పి. సాయి ఈశ్వర్ యశ్వంత్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కనిగిరి సబ్ డివిజన్.

**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 4**



కనిగిరి సబ్ డివిజన్ పరిధిలో మైనర్ వయస్సు న్న పిల్లలు వాహనాలు నడపడం చట్ట విరుద్ధం అని, మైనర్ డ్రైవింగ్కు అనుమతి ఇచ్చిన తల్లిదండ్రులు లేదా సంరక్షకులపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని కనిగిరి సబ్ డివిజన్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పి. సాయి ఈశ్వర్ యశ్వంత్ హెచ్చరించారు. బుధవారం కనిగిరి సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి పి. సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ మైనర్ పిల్లలు వాహనాలు నడిపే సందర్భాలలో, సంబంధిత మైనర్ పిల్లల తల్లిదండ్రుల డ్రైవింగ్ లైసెన్సు సస్పెండ్ చేయడం జరుగుతుంది. అదేవిధంగా, నూతన మోటార్ వాహనాల చట్టం ప్రకారం రూ. 25,000/- జరిమానా విధించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. మైనర్ పిల్లలు వాహనాలను నడపడంవల్ల ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే అవకాశాలు ఉన్నాయని ప్రజలు గ్రహించాలన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించి రోడ్డు భద్రత పరిరక్షణలో భాగస్వాములు కావాలని డి.ఎస్.పి. పి. సాయి ఈశ్వర్ యశ్వంత్ డివిజన్ ప్రజలను కోరారు.

# ఉద్యోగ విజేత లకు విద్యార్థుల సమక్షంలో ఘన సన్మానం



**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 4**

కందుకూరుకు చెందిన దమ్ము జయసూర్య గ్రూప్-2 పరీక్షలో ఉత్తీర్ణత పొంది ఎక్సైజ్ సబ్ ఇన్ స్పెక్టర్ గా ఎంపికైన సంగతి తెలిసిందే.ఐతే కందుకూరు లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యం గా పెట్టుకుని నేడు తన లక్ష్యాన్ని చేరుకున్న జయసూర్య బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల డైరెక్టర్స్ గా ఉన్న జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు ల శిష్యుడే.ఇదే విధంగా మరో విద్యార్థిని బిందు యోజిత కష్టపడి చదివి కెనరా బ్యాంకు (పి ఓ) గా ఉద్యోగం సంపాదించింది. ఈ నేపథ్యంలో వీరిద్దరూ ఒకప్పుడు వారి వద్ద చదువుకున్న కృతజ్ఞతా భావంతో ఆప్యాయంగా పలకరించడానికి మంగళవారం కందుకూరు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ కాలేజ్ వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా వారికి కాలేజీ విద్యార్థినీ,విద్యార్థులు,ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించి సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఒక లక్ష్యం పెట్టుకుని ఆ దిశగా పయనించి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు.ఇంటర్ దశలో ఉన్నపుడు మన పై ఉపాధ్యాయులు కాస్త కఠినంగా వ్యవహరించినప్పటికీ అది మన మంచికే అన్నట్లు విద్యార్థులు ముందుకు పోవాలన్నారు.డైరెక్టర్స్ మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాన్ని చేరుకున్న మా పూర్వ విద్యార్థుల కి విద్యా బోధన అందించినందుకు మాకు ఎంతో గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నీరుకట్టు మస్తానయ్య నేటి తరానికి ఆదర్శప్రాయుడు.

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్. నారాయణ.

## పామూరులో నీరుకట్టు మస్తానయ్య 27వ వర్ధంతి వేడుకలు.

**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 4**

సీపీఐ మాజీ మండల కార్యదర్శి నీరుకట్టు మస్తానయ్య నేటి తరానికి ఆదర్శప్రాయుడని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. మస్తానయ్య 27వ వర్ధంతి వేడుకలను బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కందుకూరు రోడ్డు లోని మస్తానయ్య స్తూపం వద్ద పార్టీ కార్యకర్తలు అభిమానులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎలమందరెడ్డి భవన్ లో పాలపర్తి మస్తాన్ రావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన మస్తానయ్య పట్టణంలో పేద బడుగు బలహీన 27 వ వర్ధంతి సభ వర్గాల ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివి అన్నారు. ఆయన చేసిన సేవకులకు శాశ్విత గుర్తింపుగా కందుకూరు రోడ్డులో ప్రజల సహకారంతో స్థూపమును నిర్మించడం జరిగిందన్నారు. ఆయనకు సంతానం లేనప్పటికీ



కార్యకర్తలే బిడ్డలుగా చూసుకుంటూ పార్టీ బలోపేతానికి తుది శ్వాస వరకు కృషి చేసిన మస్తానయ్య చిరస్మరణీయుడని కొనియాడారు ఆదాని, అంబానీ, బడా పారిశ్రామికవేత్తల కు దేశ సంపదను అప్పగిస్తూ ప్రైవేటీకరణకు బిజెపి పాలన ద్వారాలు తెలిసిందని, సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచవ్యాప్తంగా శరవేగముగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ భారతదేశంలో మూఢ, మత విశ్వాసాలతో పాలన సాగించడం దురదృష్టకరమన్నారు. మోడీ అమిత్ షా ఈ దేశాన్ని బడా వ్యాపారులకు ఆదాని అంబానీకి తనకా పెడతారని ఎంఎల్ నారాయణ విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి,సిపిఐ మండల కార్యదర్శి పోతుల ప్రభాకర్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, మండల సహాయ కార్యదర్శి పాలపర్తి మస్తాన్ రావు, ఆకుల మోహన్ రావు, మహేష్ , సిఎస్ పురం సీపీఐ కార్యదర్శి ఎస్.కె పెద్ద మస్తాన్ , వెంకట్ రెడ్డి , రమణారెడ్డి , సూరిబాబు , హిసం సింగ్, లోకశాలి రమణయ్య, దేవకుమార్, ఆదిలక్ష్మమ్మ, మరియమ్మ, ఖాజాబీ,సిపిఐ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెటీరియల్ షీట్ జనరేషన్ చేసి పేమెంట్ చేయాలి



**పొన్నలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 4**

స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో డాక్టర్ పి సుజాత ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెటీరియల్ పేమెంట్ కింద పని చేసిన రైతుల గోకులం షెడ్లు పనులు, పశువుల నీటి తొట్టెలు, ఇంకుడు గుంతలు పండ్ల తోటల పేమెంట్ ల గురించి రాబోయే 20 రోజుల్లో ప్రతి పనికి మెటీరియల్ షీట్ జనరేషన్ చేసి పేమెంట్ చేయాలని తెలిపారు మండలంలోని అన్ని గ్రామపంచాయతీ పరిధిలో పనులకు పోకుండా ఉండేవారికి ఉపాధి పనులు కనిపించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుధాకర్, ఈసీ కోటేశ్వరరావు, టి ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# మేదరమెట్ల ఆర్టీసీ బస్టాండ్ను తనిఖీ చేసిన జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి

### ప్రయాణికుల సౌకర్యాలపై ఆరా.. సిబ్బందికి దుప్పట్ల పంపిణీ



**అద్దంకి ఆర్సీ ఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 4**

కొరిశపాడు మండలం, మేదరమెట్ల ఆర్టీసీ బస్టాండ్ను బుధవారం ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బస్టాండ్ అంతా కలియతిరుగుతూ ప్రయాణికులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. బస్టాండ్లో ఉన్న తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల పరిశుభ్రత వంటి అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. బస్టాండ్ తనిఖీ అనంతరం, జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు వితరణగా దుప్పట్లను పంపిణీ చేశారు. సంస్థ అభివృద్ధిలో కార్మికుల కృషి ఎంతో ఉందని, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 04**

విద్యుత్ మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సుజాత నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని టౌన్ విద్యుత్ డి.ఇ.ఇ. కె.వి.పి. రంగారావు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# ఫోర్జరీ సంతకాలతో సమావేశమా..?

### ప్రశ్నిస్తే బయటకి పొమ్మంటారా..? -రాజ్యాంగ విరుద్ధంగా సర్వసభ్య సమావేశం..!

### ఎంపిడిఓ తీరుపై వైస్ ఎంపీపీ తీవ్ర ఆగ్రహం -సంతకాలతో సరిపెట్టుకుని, అర్ధాంతరంగా ముగిసిన సమావేశం

**పుల్లల చెరువు పెన్ పవర్ ఫిబ్రవరి 4**

పుల్లల చెరువు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా సాగిందని వైసిపి వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.కోరం లేకుండా, ఎంపిటిసి సభ్యుల హాజరు లేకపోయినా అధికార అహంకారంతో సమావేశాన్ని ప్రారంభించడం చట్ట విరుద్ధమని ఆయన ఆరోపించారు.ఫోర్జరీ సంతకాలతోనే సమావేశాన్ని ప్రారంభించడం ఏ నిబంధనలో ఉందని ఎంపిడిఓ మరియదాసును పత్రిక సమావేశంలో ఆయన ప్రశ్నించారు. ప్రజాప్రతినిధుల హాజరు లేకుండా, ప్రజాస్వామ్యబద్ధంగా చర్చ జరగకుండా సమావేశం ఎలా నిర్వహిస్తారని నిలదీశారు.ప్రశ్నిస్తే సభ్యులను బయటకు వెళ్లమని ఆదేశించడం అధికార దుర్వినియోగానికి పరాకాష్టగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైసిపి వైస్ ఎంపీపీ మాట్లాడుతూ సర్వసభ్య సమావేశం అంటే ప్రజాప్రతినిధుల కోసం. కానీ ఇక్కడ ఎంపీటీసీ సభ్యులను పక్కన పెట్టి, అధికారులే రాజ్యాంగం మీరుతూ సమావేశం నడిపించారు. ఇది పూర్తిగా ప్రజాస్వామ్య హత్యే. ఇలాంటి తీరుతో పాలన సాగితే ప్రజలు మౌనంగా ఉండరు, అని హెచ్చరించారు.మల్లాపాలెం ఎంపిటిసి, మండల ఉపాధ్యక్షులు లింగంగుంట్ల రాములు కూడా ఎంపిడిఓ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సర్వసభ్య సమావేశాన్ని అధికారుల ఇష్టారాజ్యంగా నడిపించడం రాజ్యాంగ విరుద్ధం. ప్రశ్నించే హక్కు ప్రజాప్రతినిధులకు ఉంటుంది. కానీ ఇక్కడ ప్రశ్నిస్తే పొమ్మంటారు. ఇదేనా టీడీపీ ప్రభుత్వ పాలన? అంటూ విమర్శించారు.ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేస్తోందని, అధికారులకు అడ్డుకట్ట లేకుండా పోయిందని వైసిపి



నాయకులు ఆరోపించారు.గ్రామస్థాయి పాలనలోనూ నియంతృత్వ ధోరణి పెరిగిపోయిందని, ఎంపిడిఓలు ప్రజాప్రతినిధులపై అధికారం చెలాయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.సమావేశంలో ఎలాంటి చర్చలు జరగకుండానే, కేవలం సంతకాలతో సరిపెట్టుకుని సమావేశాన్ని ముగించడం ప్రజల సమస్యలను తుంగలో తొక్కడమేనని వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.టీడీపీ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, అధికారులే పాలకులుగా వ్యవహరిస్తున్న పరిస్థితి నెలకొందని పుల్లల చెరువు మండలంలో ఈ ఘటన స్పష్టంగా కనపడుతోందని వైసిపి నాయకులు తీవ్ర విమర్శలు గుప్పించారు.

# ఛలో పోతిరెడ్డిపాడు కార్యక్రమమును విజయవంతం చేయండి

### - వైసీపీ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ



**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 4**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు డా,,కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న చలో పోతిరెడ్డి పాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా వైకాపా నాయకులు పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ సూచనలమేరకు రాయలసీమ ఎత్తిపోతల పథకం పై చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి ఇద్దరు కలిసి కుమ్మక్కై రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపి రాయలసీమ రైతులకు, ప్రజలకు సాగు, త్రాగు నీరు రాకుండా రాయలసీమకు చేస్తున్న అన్యాయానికి వ్యతిరేకంగా రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధన కొరకు ఫిబ్రవరి 5వ తేదీన (గురువారం) ఉదయం 10:00 గం. లకు నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం లోని పోతిరెడ్డి పాడు గ్రామం వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు మద్దతుగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నుండి రైతులు, పార్టీ సమన్వయకర్తలు ముఖ్య నాయకులతో కలిసి తేదీ :05-02-2026 న ఉదయం గం. 06:00 లకు జిల్లా పార్టీ కార్యాలయం, సాయిరాం నగర్, పొదలకూరు రోడ్డు నుండి ర్యాలీగా బయలుదేరి వెళ్లాలని నిర్ణయించుకున్నందున రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పార్టీ ప్రజా ప్రతినిధులను పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు విరివిగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు ఉదయం 10 గంటలకు వైఎస్ఆర్సిపి కందుకూరు పార్టీ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ జరుగింది. ఈకార్యక్రమంలో నియోజకవర్గం రైతు అధ్యక్షులు చంద్ర మౌళి , జిల్లా జాయింట్ సెక్రెటరీ తోకల కొండయ్య, ఉప్పుటూరి నాగేశ్వరరావు ,జిల్లా ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం ,రాష్ట్ర బూత్ కమిటీ జాయింట్ సెక్రెటరీ గణేశంగంగిరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వర రావు, పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ , మహిళా అధ్యక్షులు వసంత లక్ష్మి, తల్లపనేని గోపి , షేక్ రహీం , దేవరకొండ ఆదిలక్ష్మి , తన్నీరు ధరణి , ఉచ్చులూరి రవీంద్ర , కొచ్చెర్ల మాల్యాద్రి, షేక్ సుల్తాన్ , సయ్యద్ నాయీం బాషా , షేక్ సుల్తాన్ బాషా , షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

### కోవిలంపాడు లో యుఎఫ్ఎస్

# సర్వే తనిఖీ చేసిన ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 4**

మండల పరిధిలోని కోవిలంపాడు గ్రామ సచివాలయ పరిధిలో కొనసాగుతున్న యుఎఫ్ఎస్ ఫీల్డ్ సర్వే కార్యక్రమాన్ని బుధవారం ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వే పనుల పురోగతిని ఆయన నిశితంగా పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు.పంచాయతీ పరిధిలో చేపడుతున్న యుఎఫ్ఎస్ సర్వేలు ఎటువంటి ఆలస్యం లేకుండా పూర్తిచేయాలని, ప్రతి ఇంటిని కవర్ చేస్తూ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని అలాగే ఇంటి పన్ను వసూలు ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యుఎఫ్ఎస్ సర్వే ద్వారా గ్రామాభివృద్ధికి



అవసరమైన ఖచ్చితమైన సమాచారం లభిస్తుందని సూచించారు తనిఖీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయి నుంచే పార్టీ పటిష్ఠతకు నాగార్జున రెడ్డి అడుగులు

### పార్టీ గ్రామ కమిటీలకు శ్రీకారం



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 4**


2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చెందినా ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం,వైఎస్సార్ కార్యకర్తల కోసం పూర్తి సమయాన్ని కేటాయిస్తున్న పార్టీ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే కె నాగార్జున రెడ్డి ప్రయత్నాలు సాగిస్తున్నారు . కూటమి ప్రభుత్వ వరుస వైఫల్యాల నేపథ్యంలో ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తూనే, గ్రామస్థాయిలో వైఎస్సార్ సీపీ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా చేసుకున్నారు.గిద్దలూరు నియోజకవర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల నియామక కార్యక్రమంలో భాగంగా బుధవారం గిద్దలూరు మండలం ఉయ్యాయా లవాడ కొమ్మునూరు, వేములపాడు గ్రామంల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి,గ్రామస్థాయిలో పార్టీని మరింత బలంగా నిలబెట్టే విధంగా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త పాత్ర అత్యంత కీలకమని,గ్రామస్థాయి నుంచి ప్రజలతో బలమైన అనుబంధం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు అదేవిధంగా ఆయా గ్రామాల్లో కొత్త వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ప్రకటించారు.పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేస్తూ,భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో కడప వంశీదర రెడ్డి , బొర్రా కృష్ణారెడ్డి, చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,మానం బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు నియోజకవర్గంలో విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటన

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

### ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 4**



గిద్దలూరు నియోజకవర్గంలో శుక్రవారం విద్యు త్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విస్తృతంగా పర్యటన కొనసాగు తుందని ఈసందర్భంగా అభి వృద్ధి పనులకు భూమి పూజ లు, పలు ప్రారంభోత్సవాలో పాల్గొంటారని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు శుక్రవారం ఉదయం 09:00 గంటలకు, కొమరోలు మండలం, చింతలపల్లిలి పంచాయతిలో నూతనంగా నిర్మించిన చేసినా 33/11 కె వి విధ్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభిస్తారని ఉదయం 10:00 గంటలకు, గిద్దలూరు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ ఎదురుగా నీయర్ (ఆర్టీసీ బస్టాండ్) దగ్గర ఐరా హాస్పిటల్ ప్రారంభోత్సవం ఉదయం 10:30 గంటలకు, గిద్దలూరు పట్టణంలోని విధ్యుత్ కార్యాలయం తనిఖీ చేస్తారని ఉదయం 11:00 గంటలకు రాచర్ల మండలం, గౌతవరం అనంపల్లె నుండి గౌతవరం గ్రామం వరకు 73 లక్షలతో సి సి రోడ్డు శంకుస్థాపన ఉదయం 11:30 గంటలకు కంభం మండలం, తురుమెళ్ల గ్రామంలో 50 లక్షలతో నిర్మించిన పలు సి సి రోడ్లు ప్రారంభిస్తారు. ఉదయం 11:45 గంటలకు కంభం మండలం, నర్సిరెడ్డి పల్లె గ్రామానికి కోటి రూపాయలతో బి టి రోడ్డు కుశంకుస్థాపన మధ్యాహ్నం 12:30 గంటలకు కంభం మండలం, ఎల్ కోట గ్రామంలో 5 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన రోడ్డు ను ప్రారంభిస్తారని ఎమ్మెల్యే ముత్తుముల తెలిపారు .ఈకార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గంలోని ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని అశోకరెడ్డి కోరారు.

# క్యాన్సర్ వ్యాధి పై అవగాహన అవసరం

### - హెచ్ సి జి ఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ రేడియో ఆనకాలజిస్ట్ డాక్టర్ ఆర్ వి రఘునందన్




**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 04**

భారత దేశంలో క్యాన్సర్ వ్యాధి ఎక్కువగా ఉందని అందుకోసం ప్రజలకు దానిపై అవగాహన ఎంతో అవసరం అని హెచ్ సి జి ఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ రేడియో ఆనకాలజిస్ట్ డాక్టర్ ఆర్. వి రఘునందన్ అన్నారు. ఫిబ్రవరి 4 అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ఎమ్మెన్నార్ క్యాన్సర్ హాస్పిటల్ లయన్స్ క్లబ్ ఒంగోలు సిటిజన్ ఆధ్వర్యంలో నగరంలోని రంగారెడ్డి చెరువు కట్టపై గాంధీ విగ్రహం వద్ద అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సు ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో క్యాన్సర్ తక్కువ ఉన్నప్పటికీ భారతదేశంలో ప్రతి ఐదు మందిలో ఒకరికి క్యాన్సర్ ఉందన్నారు. ప్రస్తుతం అధునాతనమైన టెక్నాలజీతో క్యాన్సర్ వ్యాధిని కనుగొనేందుకు యంత్రాలు ఉన్నాయని అందువలన ప్రజలు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని అన్నారు. వాకర్స్ కి అవసరమైన స్క్రీనింగ్ పరీక్షలతో పాటు షుగర్, బీపీ పరీక్షలు ఉచితంగా ఏర్పాటు చేశామని అన్నారు. ఆహార అలవాటు వలన కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని అన్నారు. మొదటి దశలోనే స్కాన్సర్ ను కనుగొంటే సులభతరంగా క్యాన్సర్ ను జయించవచ్చని అందువలన ప్రజలు తప్పనిసరిగా క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్జికల్ ఆనకాలజిస్ట్ డాక్టర్ ఆళ్ల దీప్తి, లయన్స్ క్లబ్ సిటిజన్స్ అధ్యక్షులు పబ్బిశెట్టి రాజేష్, కార్యదర్శి నాగ సూరి ఆనంద్ బాబు, కోశాధికారి శెనగేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 విజేత చెవుల నవీన్ యాదవ్ కు ఘనంగా సన్మానం

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 4**

మండలంలోని అంబవరం గ్రామానికి చెందిన చెవుల నవీన్ యాదవ్ ఇటీవల ప్రకటించిన గ్రూప్-2 ఫలితాల్లో విజేతగా నిలిచారు ఈ సందర్భంగా బుధవారం అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ షరీఫ్ మరియు ఉపాధ్యాయులు నవీన్ యాదవ్ ను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత చెవుల నవీన్ యాదవ్ మాట్లాడుతూ తన విజయాన్ని తల్లిదండ్రులు, గురువులు, మిత్రులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. నిరంతర శ్రమ, క్రమశిక్షణ, గురువుల మార్గదర్శకత్వమే తన విజయంలో కీలక పాత్ర పోషించాయని



పేర్కొన్నారు.అలాగే గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా సరైన లక్ష్యంతో ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి తన భవిష్యత్తు కోసం స్పష్టమైన యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని కష్టపడి చదవాలని సూచించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నవీన్ యాదవ్ విజయం పాఠశాల విద్యార్థులకు ఆదర్శమని, ఆయన సాధించిన విజయం విద్యార్థుల్లో పోటీ పరీక్షలపై ఆసక్తిని పెంచుతుందని అభిప్రాయపడ్డారు. అనంతరం దృష్టి లోపం గల స్టూడెంట్స్ కి సర్పంచ్ కొండూరు కొండయ్య మాజీ సర్పంచ్ గుంటిమడుగు వెంకట రామరాజు కంటి అద్దాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఖిజర్, సునీత, రాజేశ్వరి , పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 5వ తారీఖున

## చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలి

### ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 4**

ఏ.ఐ.జె.ఏ.సి.టి.ఒ. ఫిబ్రవరి 5వ తారీఖున చలో ఢిల్లీ లో నిర్వహించే పార్లమెంట్ మార్చ్ కార్యక్రమానికి ఉపాధ్యాయులు అందరు హాజరు అయి జయప్రదం చేయవలసిందిగా ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి.హృదయరాజు ప్రధాన కార్యదర్శి ఎస్ చిరంజీవి కోరారు. ఇన్సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలని 30 /20 సంవత్సరాల తర్వాత టెట్ నిర్వహించడం అసంబద్ధమని ఇన్ సర్వీస్ టీచర్లకు మినహాయింపు ఇస్తూ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు తేవాలని కోరారు సిపిఎస్ , యుపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ,ఓ. పి .ఎస్ .ను పునరుద్ధరించాలని కోరారు .2020 నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని కోరారు విద్యార్థులు తక్కువగా ఉన్న ప్రాథమిక పాఠశాలలు మూసివేసే విధానానికి స్వస్తి పలకాలని అలాగే ఉపాధ్యాయులకు బోధనకు దూరం చేసి బోధ నేతర పనులకు రద్దుచేసి పేద బలహీన బడుగు వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందేట్లుగా చేయాలని కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ వివిధ డిమాండ్ల కోసం ఫిబ్రవరి 5న జరుగుతున్న చలో ఢిల్లీకి విరివిగా ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఏపీటీఎఫ్ పక్షాన కోరుతున్నాము. రాష్ట్ర ఏపీటీఎఫ్ మాజీ ఉపాధ్యక్షులు వై శ్రీనివాసులు మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి టి పాండురంగ స్వామి గౌరవ అధ్యక్షులు ఎస్ హుమాయున్ కబీర్ , మార్కాపురం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ వి శేషు కుమారు,జిల్లా అకాడమిక్ సభ్యులు డి వెంకటేశ్వర్లు గిద్దలూరు సీనియర్ ఏపీటీఎఫ్ నాయకులు డివి పిచ్చయ్య, ఎంవి రమేష్ తదితరులు సంయుక్త ప్రకటనలో కోరారు.

# నివాళులు అర్పించిన ముత్తుముల కృష్ణ కిశోర్



**గిద్దలూరు పెన్ వర్ ఫిబ్రవరి 4**

గిద్దలూరు మండలం ముండ్లపాడు తెలుగుదేశం నాయకులు ముప్పురి రామయ్య (67) అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిశోర్ "రెడ్డి వారి నివాసం వద్దకు వెళ్లి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు వీరితో పాటు రాచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కటిక యోగానంద్, కడియం శేషగిరి, లంకా నరసింహ రావు,కౌన్సిలర్ లొక్కు రమేష్, పగిడి రమణ, వీరనారాయణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# లారీ ఢీకొని వృద్ధురాలు దుర్మరణం



**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 4**

కొరిశపాడు మండలం, మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కొరిశపాడు జంక్షన్ సమీపంలో బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. అతివేగంగా వచ్చిన కంటైనర్ లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేదరమెట్ల గ్రామానికి చెందిన గుండబొమ్మల. భాగ్యలక్ష్మి (68), భర్త బ్రహ్మయ్య, మార్కెట్ యార్డ్ వద్ద జరుగుతున్న కూరగాయల సంతకు వెళ్లారు. ఉదయం సుమారు 9:30 గంటల సమయంలో కూరగాయలు కొనుగోలు చేసి తిరిగి ఇంటికి వస్తుండగా, కొరిశపాడు పోలీస్ స్టేషన్ జంక్షన్ సమీపంలో ఈ ఘోరం జరిగింది. అద్దంకి వైపు నుంచి వస్తున్న కంటైనర్ గూడ్స్ క్యారియర్ లారీని డ్రైవర్ పుప్పల. రాంబాబు అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి రోడ్డు దాటుతున్న భాగ్యలక్ష్మిని బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో లారీ చక్రాలు ఆమె కాళ్లపై నుంచి వెళ్లడంతో తీవ్ర రక్తగాయాలై ఆమె అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే మేదరమెట్ల ఎస్.ఐ మహమ్మద్. రఫీ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, లారీని స్వాధీనం చేసుకుని డ్రైవర్పై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# సిఎం యోగి ఆదిత్యనాథ్‌ను కలిసిన పట్టాభి రామేశ్వరరావు

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 4**

ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ను ఆల్ ఇండియా బల్క్ డ్రగ్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు కదిరి బాబురావు విద్యాసంస్థల జాయింట్ సెక్రెటరీ చందానా పట్టాభి రామేశ్వరరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.



## 5వ తేదీన చింతలపల్లి పంచాయతీలో

# నూతన విద్యుత్ సబ్ స్టేషన్ కు ప్రారంభోత్సవం

**నూతన విద్యుత్ సబ్స్టేషన్ కు ప్రారంభోత్సవం చేయనున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్.**

**కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి విజ్ఞప్తి.**

**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 4**

కొమరోలు మండలం చింతలపల్లి పంచాయతీలో నూతనంగా నిర్మించిన 33/ 11 కేవీఎస్ఎస్ విద్యుత్ సబ్స్టేషన్ కు ఈనెల 6వ తేదీ శుక్రవారం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లుగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. నూతన సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని సబ్ స్టేషన్ను ప్రారంభోత్సవం చేయనున్నట్లుగా ఆయన తెలిపారు .విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల చింతలపల్లి, పుల్లారెడ్డి పల్లె పంచాయతీలలోని అన్ని గ్రామాలతో పాటు



కొమరోలు పంచాయతీలోని పలు గ్రామాలకు విద్యుత్ సౌకర్యాలు మెరుగు దలకానున్నట్లుగా ఆయన తెలిపారు. దీనితో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు కలుగునున్నదని ఆయన పేర్కొన్నారు. కావున ఈనెల 6వ తేదీ ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కొమరోలు మండలంలోని తెలుగుదేశం పార్టీ ,జనసేన, భారతీయ జనతా పార్టీ నేతలు, కార్యకర్తలు అభిమానులు తోపాటు అన్ని వర్గాల ప్రజలు రైతులు అధిక సంఖ్యలో హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శాసనసభ్యులు అశోక్ రెడ్డి కోరారు.

# పై అధికారుల ఒత్తిడితో చిరుద్యోగి ఆత్మహత్య

**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఫిబ్రవరి 04**

మండల కేంద్రంలోని ఉపాధి హామీ ఎపిఓ ఐటిడిఏ కార్యాలయంలో పనిచేయుచున్న జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ వేషపోగు ప్రసాదరావు కార్యాలయ ఆవరణలో చెట్టుకుఉరివేసుకొని మరణించడం బుధవారం జరిగింది. వివరాలలోనికి వెళితే ఇటీవల తమపై అధికారుల ఒత్తిడి ఎక్కువైందని దీన్ని భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లుగా తమ కార్యాలయం గ్రూప్ వాట్సప్ నందు వివరాలు పొందుపరిచిన గ్రూపులో పంపించి ఆ తదుపరి ఉరివేసుకొని చనిపోయినట్లుగా విశ్వసనీయ సమాచారం. మృతుడు ప్రసాదరావుది పెదారవీడు మండలం పెద్ద ఆరవీడు గ్రామానికి చెందిన వ్యక్తి ఇతనికి భార్య ఇద్దరు కుమారులు కలరు ఇతను దోర్నాల ఏబీఎమ్ పాలెం నందు స్థానిక నివాసమేర్పరచుకొని ఉంటున్నట్లుగా తెలుస్తుంది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటరమణ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. చనిపోయిన ప్రసాదరావు బంధువులు



ప్రసాదరావు కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# కశ్యపురంలో రాజముద్ర పాస్ పుస్తకాల పంపిణీ



**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 04**

జె. పంగులూరు మండలం, కశ్యపురం గ్రామంలో బుధవారం రాజముద్రతో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ హక్కుల రక్షణలో భాగంగా, గతంలో ఉన్న రాజకీయ చిహ్నాలను తొలగించి, అధికారిక రాజముద్రతో ముద్రించిన నూతన పాస్ పుస్తకాలను తహసీల్దార్ రైతులకు అందజేశారు. గ్రామంలో మొత్తం 463 ఖాతాదారులు ఉండగా, మొదటి విడతలో భాగంగా ప్రస్తుతం 214 పాస్ పుస్తకాలను అర్హులైన రైతులకు పంపిణీ చేయనున్నట్లు రెవెన్యూ అధికారులు వెల్లడించారు. మిగిలిన పాస్ పుస్తకాల జారీ ప్రక్రియపై అధికారులు స్పష్టతనిస్తూ.. జాయింట్ ఎల్పీఎం, మిగిలిన భూములకు సంబంధించి సాంకేతిక ప్రక్రియ కొనసాగుతోందని, అవి పూర్తి కాగానే పుస్తకాలు జారీ చేస్తామన్నారు. అలాగే మృతి చెందిన రైతుల పేరు మీద ఉన్న ఖాతాలకు సంబంధించి, వారి వారసులు తమలో తాము పార్టీషన్ (ఆస్తి పంపకాలు) రాసుకున్న తర్వాత, నిబంధనల ప్రకారం మ్యుటేషన్ ప్రక్రియ పూర్తి చేసి కొత్త పుస్తకాలు అందజేస్తామని తెలిపారు. ఇదే సమయంలో రైతులు ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలపై కూడా అధికారులు సానుకూలంగా స్పందించారు. పాస్ పుస్తకాల్లో ఆధార్ నంబర్లు తప్పుగా పడినా లేదా ఫోటోలు మారిపోయి ఉన్నా రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని, అటువంటి తప్పులను వెంటనే సరిచేసి కొత్త పుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నల్లగుంట్ల కొర్రపోలు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**పెద్ద దోర్నాల పెన్ పవర్ జనవరి 4**

మండలంలోని నల్లగుంట్ల మరియు కొర్రపోలు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తుంది.కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో సాగులో ఉన్న మొక్కజొన్న పంటలను సందర్శించడం జరిగింది.ప్రస్తుతం మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు కత్తెన పురుగును గుర్తించడం జరిగింది.ఈ పురుగు నివారణకు ఏమమేక్టిన్ బెంజూయేట్ 100 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలని అలాగే ముచ్చు లో కార్బోఫిరాన్ 3+ గుళికలను నాలుగు కేజీలు ఎకరానికి మోసులలో వేసినట్లయితేపురుగు అరికట్ట పోవచ్చు,అని తెలిపారు. ఈ పంట నమోదు,భూసార పరిరక్షణ పథకం రైతు విశిష్ట నమోదు సంఖ్య రైతు యాప్ వాటి గురించి రైతులకు అవగాహన కల్పించారు రబీ లో



సాగుచేసిన పంటలను 20.02. 2026 లోపల ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు అలాగే రైతు ఈ కేవైసీ కూడా చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీఈవో పార్వతి బాయి, సొసైటి డైరెక్టర్ శేఖర్ బాబు గారు మరియు రైతులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులుగా పిన్నిక శివ

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఫిబ్రవరి 4**

మార్కాపురంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం పాలకమండలి నియామకం జరిగింది. ఈ మండలిలో సభ్యులుగా పిన్నిక శివకు స్థానం తగ్గింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, శ్రేయోభిలాషులు, మిత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పిన్నిక శివ మాట్లాడుతూ ఈ పదవి నియామకానికి సహకరించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



పిన్నిక శివ మార్కాపురం పట్టణ బీసీ సంఘం అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. తెలుగు దేశం పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన పిన్నిక శివకు ఈ పదవి వరించడం పట్ల పిన్నిక శివ మిత్ర మండలి సభ్యులు హనీష్, మహేష్, లక్ష్మి రెడ్డి, కాశి రెడ్డి, మండ్ల శ్రీను, మాలాంటి సుబ్బారెడ్డి, దొండపాటి, దూదేకుల నాగూర్ తదితరులు ఆయనను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్సీ విద్యార్థుల స్కాలర్షిప్ కొరకు 40శాతం ప్రభుత్వ నిధులు విడుదల

**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ ఫిబ్రవరి 04**

ప్రకాశం జిల్లాలో 245 కళాశాలలకు గాను 180 కళాశాలలకు మొదటి విడతగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధుల నుండి 40శాతం నిధులను విద్యార్థుల స్కాలర్షిప్ కొరకు విడుదల చేసినట్లు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి ఎన్. లక్ష్మా నాయక్ తెలియజేశారు. షెడ్యూల్డ్ కులముల విద్యార్థులు మొత్తము 15075 (రెన్యువల్ 9307 ఒఫ్రెష్ 5768) మందికి గాను 13996 మంది విద్యార్థిని విద్యార్థులు అర్హత ప్రమాణాలు పరిశీలన పూర్తి అయిన వారిలో 9905 మందికి 40% నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. మిగిలిన 4091 మంది విద్యార్థిని విద్యార్థులకు రెండు లేదా మూడు రోజులలో సి.యఫ్. యమ్.ఎస్. ద్వారా జమ చేయడం జరుగుతుందని తెలిపారు. 860 మంది విద్యార్థిని విద్యార్థులు సచివాలయం ద్వారా పరిశీలన జరుగవలసి ఉందని తెలిపారు. మిగిలిన 219 మంది విద్యార్థిని విద్యార్థులు సచివాలయ పరిధిలో వివిధ కారణాల అర్హత పరిశీలన పరిశీలన జరగవలసి ఉందని తెలిపారు. విద్యార్థులకు కుటుంబం యొక్క వార్షిక మొత్తం ఆదాయం రూ.2.50 లక్షలకు మించకుండా ఉండాలని, కుటుంబం కలిగిన మొత్తం భూమి విస్తీర్ణం తడి భూమి 10.00 ఎకరాలకు మించకూడదని లేదా పొడి భూమి 25.00 ఎకరాలకు మించకూడదని లేదా తడి పొడి భూములు కలిపి 25.00 ఎకరాలకు మించకూడదని తెలిపారు. కుటుంబ సభ్యుల్లో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి లేదా పెన్షనర్ అయి ఉండకూడదని, కుటుంబ సభ్యుల్లో ఎవరూ నాలుగు చక్రాల వాహనం కలిగి ఉండకూడదని,(అయితే, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాల కింద టాక్సీలు / ట్రాక్టర్లు / ఆటోలు పొందిన కుటుంబ సభ్యులకు ఈ నిబంధన వర్తించదు) తెలిపారు. పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్న కుటుంబానికి స్వంత ఆస్తి లేకపోయినా లేదా నివాస, వాణిజ్య భవన విస్తీర్ణం 1500 చదరపు అడుగులలోపు మాత్రమే ఉన్నా అర్హత కలిగి ఉంటుందని,కుటుంబ సభ్యుల్లో ఎవరూ ఆదాయపు పన్ను చెల్లించేవారై ఉండకూడదని తెలిపారు. అర్హత ప్రమాణాలు ధృవీకరణ పూర్తి చేసి తదుపరి నిధులు విడుదల సమయానికి ఉపకరవేతనములు జమ అగులాగున చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# క్యాన్సర్ పై విద్యార్థులకు అవగాహన



**పొన్నలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 4**

మండలంలోని చెరువు కుమ్ము పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శైలజ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి రవి కిరణ్ మాట్లాడుతూ శరీరంలో ఎక్కడైనా కణజాలం అవసరం లేకుండా విపరీతంగా పెరిగిపోవడమే క్యాన్సర్ అని పేర్కొన్నారు. ఆహార అలవాట్లు, రేడియేషన్, దోమపానం, ఉబకాయం తదితరాలు క్యాన్సర్ కు కారకాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్యం పై విధిగా దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ-పంట నమోదు తప్పనిసరి

## వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు



**కొనకనమిట్ల పెన్ పవర్ ఫిబ్రవరి 4**

పంట సాగుచేసిన ప్రతి రైతు ఈ-పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు సూచించారు. మండలంలోని తువ్వపాడు,కాట్రగుంట గ్రామాలలో బుధవారం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కె. ప్రకాష్ రావు రైతులతో మాట్లాడారు. పొలం కలిగిన ప్రతి రైతు తమ మొబైల్ ఫోన్లో ఏపీఏఐఎంఎస్ యాప్ను తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.ఈ యాప్ ద్వారా రైతులు తాము సాగు చేసిన పంటల వివరాలను స్వయంగా పంట నమోదు చేసుకునే సదుపాయాన్ని వ్యవసాయ శాఖ కొత్తగా అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు.అలాగే వాతావరణ మార్పులు, పంటలను ఆశించే తెగుళ్లు--పురుగుల ఉధృతి,వివిధ పంటలకు సంబంధించిన ప్రభుత్వ మద్దతు ధరలు,పంటల సాగులో పాటించాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులపై కూడా ఈ యాప్ ద్వారా సమాచారం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విక్రమ్, వ్యవసాయ సహాయకులు సరస్వతి,రామాంజనేయులు,రైతులు హాజరయ్యారు.

# మళ్లీ...బూతులతో రాజకీయాలు

**గుంటూరు, ఫిబ్రవరి 4, పెన్ పవర్** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎన్నికల విజయం తర్వాత అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించాల్సిన సమయంలో.. వీధుల వెంట జరుగుతున్న దాడులు, ప్రతిదాడులు రాష్ట్ర భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తున్నాయి. ముఖ్యంగా మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్‌ల చుట్టూ తిరుగుతున్న తాజా పరిణామాలు ప్రజాస్వామ్యవాదులను విస్మయానికి గురిచేస్తున్నాయి.నిన్న అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. రాజకీయ విమర్శలు హుందాగా ఉండాల్సింది పోయి, బూతులతో కూడిన విమర్శలు చేయడం ఖచ్చితంగా గర్హనీయం. దీనిపై టీడీపీ శ్రేణులు భగ్గుమనడం సహజమే అయినప్పటికీ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఆయన ఇంటిపై దాడి చేయడం సమర్థనీయం కాదు. పోలీసులు రంగప్రవేశం చేసి అంబటిని అరెస్ట్ చేయడంతో ఆ వివాదం ముగిసిందనుకున్న తరుణంలో, నేడు మరో కొత్త మంట రాజుకుంది.మంత్రి నారా లోకేశ్‌పై జోగి రమేశ్ చేసిన విమర్శలను సాకుగా చూపి టీడీపీ శ్రేణులు ఆయన ఇంటికి నిప్పు పెట్టడం అత్యంత దారుణమైన విషయం. అంబటి చేసిన వ్యక్తిగత దూషణలతో పోలిస్తే, జోగి రమేశ్ చేసినవి రాజకీయ విమర్శలుగానే పరిగణించవచ్చు. కానీ, చిన్న విమర్శను కూడా సహించలేక ఇళ్లకు నిప్పు పెట్టే స్థాయికి రాజకీయాలు దిగజారడం ఆందోళనకరం. “వైసీపీ హయాంలో జరిగిన అరాచకాలపై విసుగు చెందే ప్రజలు టీడీపీకి పట్టం కట్టారు. మళ్ళీ అదే పద్ధతులను టీడీపీ కేడర్ అనుసరిస్తే.. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి తేడా ఏముంటుంది?” అనే ప్రశ్న ఇప్పుడు సామాన్య ప్రజల నుంచి వినిపిస్తోంది.ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవజ్ఞుడు, సంయమనం పాటించే వ్యక్తి. ఆయన ఎప్పుడూ అభివృద్ధి, వ్యవస్థల ప్రక్షాళన గురించి మాట్లాడుతుంటారు. అయితే, పార్టీ కేడర్ మాత్రం నాయకుడి మౌనాన్ని 'చేతగానితనం'గా భావిస్తున్నట్టు కనిపిస్తోంది. “మాపై దాడులు జరిగినప్పుడు మేం భరించాం, ఇప్పుడు మా టైమ్ వచ్చింది” అనే పగతో రగిలిపోతున్న కేడర్, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటోంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పితే, పెట్టుబడులు రావు సరి కదా.. ఉన్న కంపెనీలు కూడా తరలిపోయే ప్రమాదం ఉంది. కేడర్ చేసే ఇటువంటి పనులు చివరకు ప్రభుత్వంపైనే మచ్చ తెస్తాయి.ఇది కేవలం ఒక పార్టీ కార్యకర్తల ఉద్రేకం మాత్రమే కాదు, రాష్ట్ర ప్రతిష్టకు

సంబంధించిన అంశం. ఈ విషయంలో చంద్రబాబు, లోకేశ్ తక్షణమే జోక్యం చేసుకోవాలి. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని, అరాచకాలకు పాల్పడితే సొంత పార్టీ వారైనా ఉపేక్షించేది లేదని కఠిన సందేశం పంపాలి. గత ప్రభుత్వ అవినీతిపై లేదా దాడులపై విచారణ జరిపి, చట్టబద్ధంగా శిక్షించాలే తప్ప వీధి పోరాటాలు పరిష్కారం కావు. ప్రతిపక్షాలు కూడా నోటిని అదుపులో పెట్టుకుని మాట్లాడాలి. బూతు పురాణాలతో రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం వల్ల నష్టపోయేది వారే అని గ్రహించాలి.ప్రజలు మార్పును కోరుకుని ఓటేశారు. ఆ మార్పు అభివృద్ధిలో, పరిపాలనలో కనిపించాలే తప్ప దాడులలో కాదు. రాష్ట్రం వల్లకాడు కాకుండా ఉండాలంటే, ప్రభుత్వం తన ఉక్కుపాదాన్ని అరాచక శక్తులపై మోపాలి. అది ప్రతిపక్షమైనా, స్వపక్షమైనా సరే! శాంతియుత ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాల్సిన బాధ్యత ఇప్పుడు పాలకుల భుజస్కంధాలపై ఉంది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## రికవరీ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

### అద్దంకి ఏపీఎం జ్యోతి ప్రసాద్ బాబు



**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 4**

అద్దంకి మండలంలోని వెలుగు యానిమేటర్లు తమకు కేటాయించిన విధులను సకాలంలో పూర్తి చేసి, అద్దంకి మండలాన్ని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలని ఏపీఎం జ్యోతి. ప్రసాద్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మండల పరిధిలోని వివోఏలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొదుపు సంఘాల సభ్యులకు సంబంధించి శ్రీనిధి, సి.ఐ.ఎఫ్, బ్యాంక్ లింకేజీ రుణాల రికవరీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా 'ఉన్నతి' పథకానికి సంబంధించిన రికవరీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా, క్షేత్రస్థాయిలో పనులు పూర్తి చేసి నివేదికలను సకాలంలో అందజేయాలని సూచించారు. అలాగే, ప్రతి ఒక్కరూ కార్యాలయ సమావేశాలకు సమయపాలన పాటిస్తూ హాజరు కావాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డి.ఎం.జి, వెలుగు సీసీలు, మండల సమాఖ్య అధ్యక్షురాలు, శ్రీనిధి మేనేజర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధే మహిళా సమాఖ్య ప్రధాన లక్ష్యం

### ఏపీఎం లక్ష్మీనారాయణ




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 4**

మండల కేంద్రంలోని సి.ఎస్.పురం వెలుగు కార్యాలయంలో విజన్ బిల్డింగ్-3 పరిధిలోని మండల మహిళా సమాఖ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీఎం లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, మహిళల ఆర్థిక అభివృద్ధే మహిళా సమాఖ్య యొక్క ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య ప్రణాళికలు, మార్పు అంశాలు, సిద్ధాంతాలపై ఆయన విస్తృతంగా అవగాహన కల్పించారు. మనకు ఇప్పటికే ఉన్న వనరులను సమర్థంగా ఎలా వినియోగించుకోవాలి, అవసరం లేని వాటిని ఎలా పక్కన పెట్టాలి, అలాగే మనకు లేని కొత్త అవకాశాలను ఎలా సాధించుకోవాలి అనే అంశాలను వివరించారు. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, సుస్థిర జీవనోపాధులు, సామాజిక భద్రత వంటి కీలక రంగాల్లో మహిళలు ముందడుగు వేయాలన్నారు. ఇందుకు సంబంధించిన సూచిక ప్రణాళికలను కూడా ఆయన వివరించారు.మహిళా సమాఖ్య బలోపేతం ద్వారా కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని, సమాజంలో మహిళల పాత్ర మరింత శక్తివంతంగా మారుతుందని ఏపీఎం లక్ష్మీనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈసీలు, యానిమేటర్లు, గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం కారు ఢీ

### ఇద్దరికీ తీవ్ర గాయాలు

**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఫిబ్రవరి 4**

మండల పరిధిలోని దోర్నాల - ఆత్మకూరు ఘాట్ రోడ్డులోని రోళ్లపెంట పెద్ద మంతనాల మధ్య బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఆత్మకూరు నుంచి శ్రీశైలం వెళ్తున్న ద్విచక్ర వాహనం, శ్రీశైలం నుంచి బెంగళూరు వెళ్తున్న కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్పై ప్రయాణిస్తున్న దాసరి అంకన్న, ఆర్తి నాగన్నలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది బాధితులను తక్షణమే దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.





# ఇక బెంగళూరు ఆరుగంటలే



**కర్నూలు, ఫిబ్రవరి 4, పెన్ పవర్:**
ఏపీలో నేషనల్ హైవే ప్రాజెక్టుల పనులు వేగవంతం అయ్యాయి. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రంగంలోకి దిగి ఇటీవల ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నైకు కనెక్టివిటీకి సంబంధించి ప్రాజెక్టులపై ఆరా తీశారు. ఈ క్రమంలో నంద్యాల జిల్లాలో 167కే హైవే పనులు వేగవంతం చేశారు. ఈ నేషనల్ హైవే అందుబాటులోకి వస్తే బెంగళూరు తర్వగా వెళ్లొచ్చు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల నిర్మాణంపై ఫుల్ ఫోకస్ పెట్టింది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించిన పనుల్ని వేగవంతం చేయాలని సూచించారు. ఈ క్రమంలో బెంగళూరుకు కనెక్ట్ చేసే కీలకమైన నేషనల్ హైవే (167కే) పనులు స్పీడ్ అందుకున్నాయి. ప్రస్తుతం నంద్యాల నుంచి కోవెలకుంట్ల మీదుగా నొస్సం వరకు 62 కిలో మీటర్ల హైవే పనులు చేపట్టారు.. అక్కడి నుంచి జమ్మలమడుగు కడప రోడ్డుకు కనెక్ట్ చేయనున్నారు. ఈ హైవే అందుబాటులోకి వస్తే.. 60 నుంచి 65 కిలో మీటర్ల దూరం తగ్గుతుందని.. బెంగళూరుకు 6 గంటల్లోపు వెళ్లొచ్చంటున్నారు.ఈ జాతీయ రహదారి 167కే నిర్మాణం కోసం 691.81 కోట్లు విడుదల చేశారు.. మొత్తం 486 ఎకరాల భూమిని సేకరించారు. నంద్యాల జిల్లాలోని ఆరు మండలాల్లోని (కోవెలకుంట్ల, ఉయ్యాలవాడ, దొర్నిపాడు, నంద్యాల, సంజామల, గోస్పాడు) 22 గ్రామాల మీదుగా వెళుతోంది. మూడుచోట్ల బ్రిడ్జిలు.. అలాగే 158 చోట్ల కల్వర్టుల నిర్మాణం చేపట్టారు. ఈ హైవేలో నాలుగు ప్రాంతాల్లో బైపాస్‌లు (కోవెలకుంట్ల, రైతునగరం, నొస్సం, గోస్పాడు) కూడా నిర్మిస్తున్నారు. ఈ ఏడాది మార్చి నాటికి ఈ బైపాస్‌లు, కల్వర్టుల నిర్మాణ పనులు పూర్తవుతాయని భావిస్తున్నారు. బైపాస్‌లు అందుబాటులోకి వస్తే నంద్యాల నుంచి నొస్సం గంటలోపే వెళ్లొచ్చు.ఈ హైవే పూర్తిచేస్తే కర్నూలు, నంద్యాల జిల్లాల ప్రజలకు బెంగళూరుతో కనెక్టివిటీ పెరుగుతుంది. ఎందుకంటే రెండు జిల్లాల నుంచి బెంగళూరుకు వెళ్లేవారిలో.. ఐటీ ఉద్యోగులు, ఉపాధి కోసం వెళ్లేవారు, వ్యాపారులు ఉంటారు. వారందరికి ప్రయాణ సమయం తగ్గుతుంది. గతంలో బెంగళూరు వెళ్లాలంటే అవుకు, కొలిమిగుండ్ల మీదుగా తాడిపత్రి, అనంతపురం మీదుగా వెళ్లేవారు.

అదే 167కే జాతీయ రహదారి అందుబాటులోకి వస్తే.. జమ్మలమడుగు, ముద్దనూరు మీదుగా తాడిపత్రి హైవేలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా బెంగళూరుకు త్వరగా వెళతారు. అలాగే ఆర్ అండ్ బీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిది కూడా కర్నూలు జిల్లా కావడంతో ఆయన కూడా ఈ హైవే పనుల్ని వేగవంతం చేయాలని అధికారుల్ని ఆదేశించారు. మొత్తం మీద బెంగళూరు వెళ్లేవారికి కీలకమైన హైవే పనులు ఊపందుకున్నాయి.

# వైసీపీకి వరుస షాకులు



**నెల్లూరు, ఫిబ్రవరి 4, పెన్ పవర్:**
ఏపీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు వరుస షాకులు తగులుతున్నాయి. తాజాగా మరో ఇద్దరు నేతలపై కేసులు నమోదయ్యాయి. మాజీ మంత్రి విడదల రజిని, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు అందించారు. సీఎం చంద్రబాబు, సోమిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాకాణిపై కేసులు నమోదు కాగా.. పోలీసులు నోటీసులు ఇచ్చారు. కాకాణి ఇంటికి వెళ్లి నోటీసులు అందజేశారు.ఏపీ రాజకీయాలు హాట్ హాట్‌గా సాగుతున్నాయి. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కేసు అధికార, విపక్ష పార్టీల మధ్య నిప్పు రాజేసింది. దీంతో మాటల తూటాలు, ఇళ్లపై దాడులు, కేసులు.. ఇలా ఏపీ రాజకీయం మొత్తం వేడెక్కిపోయింది. ఈ క్రమంలోనే విపక్ష వైసీపీ నేతలకు వరుస షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ మీద కేసులు నమోదు కాగా.. తాజాగా మరికొందరు మాజీ మంత్రులు కూడా కేసులు, నోటీసులతో ఉక్కిరిబిక్కిరయ్యే పరిస్థితి.తాజాగా మాజీ మంత్రి విడదల రజినీపై కేసు నమోదైంది. జనవరి 30వ తేదీన విడదల రజిని అనుచరులు, టీడీపీ నాయకుల మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో టీడీపీ నేతలు విడదల రజినీపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా యడ్లపాడు పోలీసులు విడదల రజినితో పాటుగా 21 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేసు నమోదు చేశారు.మరోవైపు వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. కాకాణి ఇంటికి వెళ్లిన పోలీసులు.. ఆయనకు నోటీసులు అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ టీడీపీ నేతలు చేసిన ఫిర్యాదు ఆధారంగా.. కాకాణిపై కేసులు నమోదయ్యాయి. నెల్లూరు గ్రామీణం, మనుబోలు, పొదలకూరులో కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలోనే విచారణకు రావాలంటూ కాకాణి గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చారు.అటు వినుకొండ మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత బొల్లా బ్రహ్మనాయుడుపైనా కేసు నమోదైంది. వినుకొండ పోలీసులు బొల్లా బ్రహ్మనాయుడు మీద కేసు నమోదు చేశారు. జనవరి 31వ తేదీ వినుకొండలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో బొల్లా బ్రహ్మనాయుడు, ఇతర వైసీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తోపులాట జరగ్గా.. ఓ కానిస్టేబుల్‌ను వైసీపీ నేతలు తోసేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో కానిస్టేబుల్ గాయపడినట్లు చెప్తున్నారు. ఈ కానిస్టేబుల్ ఫిర్యాదు ఆధారంగానే బొల్లా బ్రహ్మనాయుడుతో పాటుగా 27 మంది వైసీపీ నేతలపై వినుకొండ పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్లాన్ వర్కౌటవుతుందా

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆశించిన స్థాయిలో ప్రజల నుంచి స్పందన రావడం లేదు. తమ పార్టీ నేతలపై దాడులకు తెగబడుతున్నారని జగన్మోహన్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే గతంలో జగన్ ఇలాంటి దాడుల విషయంలో వ్యవహరించిన తీరును ఇప్పటికీ ప్రజలు గుర్తు చేస్తున్నారు. వారికి గుర్తు లేకపోతే సోషల్ మీడియా గుర్తు చేస్తోంది. బీపీలు వస్తే పార్టీ కార్యకర్తలు, అభిమానులు దాడి చేస్తారు అన్న జగన్ మాటను ఎక్కువ మంది గుర్తు చేస్తున్నారు. అప్పట్లో టిడిపి నేత ఒక్కరూ బోస్ డీకే అనే పదాన్ని వాడారు. దానిని విచిత్రమైన బూతుగా మార్చారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. చివరకు జగన్మోహన్ రెడ్డి అదే మాటను వక్రీకరిస్తూ.. తనను అంత మాట అంటే అభిమానులకు బీపీ వచ్చి ఆ టిడిపి నేత ఇంటిపై పడ్డారని.. అందులో ఎంత మాత్రం తప్పు లేదని తేల్చేశారు. ఇప్పుడు మాజీ మంత్రి అంబటి రాంబాబు మీడియా సమక్షంలో, పోలీసుల సమక్షంలో చంద్రబాబుపై బూతు పదం ప్రయోగించారు. ఇప్పుడు కూడా బీపీ వచ్చింది అని చంద్రబాబు ప్రకటించలేదు. ఎంతవరకు ఆయన సంమయమనం పాటించమని పార్టీ శ్రేణులను కోరేరే తప్ప ఇలా సమర్థించలేదు. అయితే తాజా పరిణామాలతో జగన్ వైఖరిని మరోసారి ప్రజల ముందు ఉంచుతోంది సోషల్ మీడియా. అయితే ఈ ఘటనతో పొలిటికల్ సెంటిమెంటు రగిలించాలని వైసీపీ భావించింది. కానీ దానికి ఎంత మాత్రం ప్రజలు అవకాశం ఇవ్వడం లేదు.మొన్నటికి మొన్న కల్తీ మద్యం వ్యవహారం జరిగింది. ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా వైసీపీ నేతలే ప్లాన్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రధానంగా మాజీ మంత్రి జోగి రమేష్ పేరు బయటకు వచ్చింది. ఈ కుట్రలో ఆయన భాగస్వామ్యం అయ్యారని నిర్ధారణ కావడంతో కోర్టు రిమాండ్ విధించింది. ఆ కేసు విచారణ అలా కొనసాగుతుండగానే ఆయన బెయిల్ పై బయటకు వచ్చారు. ఇప్పుడు అదే నేత నిత్యం లోకేష్ పై విరుచుకు పడుతూనే ఉన్నారు. అంబటి రాంబాబు కంటే దారుణంగా వ్యాఖ్యానాలు చేశారు. అయితే జోగి రమేష్ ఇంటి పై దాడి జరిగింది. కానీ ప్రజల నుంచి మాత్రం సానుభూతి లభించడం లేదు. అంబటి రాంబాబు ఇంటిపై

దాడి విషయంలో కూడా ప్రజలు లైట్ తీసుకుంటున్నారు. ఎందుకంటే ఆ ఇద్దరు నేతలు అత్యంత వివాదాస్పదులే. ఈ ఘటనల ద్వారా వైసీపీ రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం అంటే అంతకంటే మూర్ఖత్వం ఉండదు. వారి వల్ల మరింత చెడ్డ పేరు వస్తుందే కానీ.. ప్రజలు మాత్రం గుర్తించే ఛాన్స్ లేదు. దానిని జగన్ గుర్తించడం లేదు.ఏదైనా ప్రజా సమస్యలపై పోరాటం చేయవచ్చు కదా. సీనియర్ నేతలను ముందు పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించవచ్చు కదా? అయితే దానిని వదిలేసి ఇలా అంబటి రాంబాబు, జోగి రమేష్ లాంటి వారితో రాజకీయాలు చేయాలనుకోవడం మూర్ఖత్వమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలు ఇటువంటి వారితో రాజకీయం చేస్తామంటే హర్షించరంటున్నారు. ఎందుకంటే రాజకీయాల్లో వీరు వ్యవహరించిన తీరు తెలిసినదే. అధికారంలో ఉన్నప్పుడు వీరు ఎంతలా తెగించి, దూకుడుగా వ్యవహరించారో తెలియనిది కాదు. అటువంటివారితో రాజకీయాలు చేయడం ఎంత మాత్రం సహేతుకం కాదని పార్టీలో సీనియర్ నేతలు సైతం అభిప్రాయపడుతున్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి వారిద్దరిపై ఆధారపడి, ఆ రెండు ఘటనలపై పోరాటం ప్రారంభించడం అనేది నిజంగా సాహసమే.

# ఒక్క పటిష్ట జట్టు కూడా లేదు: వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాకు ఇంత ఈజీ డ్రానా



**హైదరాబాద్ పెన్ పవర్:** వరల్డ్ కప్ లాంటి మెగా ఈవెంట్ అనగానే ఆస్ట్రేలియాకు ఎక్కడ లేని పూనకం వస్తుంది. ద్వైపాక్షిక సిరీస్ లు ఎలా ఆడినా వరల్డ్ లో తమలోని మరో కోణాన్ని చూపిస్తారు. ఐసీసీ ట్రోఫీలంటే ఈజీగా గెలిచే ఆస్ట్రేలియా మరో ట్రోఫీపై కన్నేసింది. ఐసీసీ 2026 టీ20 వరల్డ్ కప్ కు రంగం సిద్ధమైంది. మరో మూడు రోజుల్లో ఈ టోర్నీ గ్రాండ్ గా ప్రారంభం కానుంది. భారత్, శ్రీలంకలు సంయుక్తంగా ఆతిధ్యమిస్తున్న ఈ మెగా టోర్నీ 2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. ఈ టోర్నీలో ఆతిధ్య జట్టు ఇండియాతో పాటు ఆస్ట్రేలియా కూడా టైటిల్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. షెడ్యూల్ ప్రకారం ఆస్ట్రేలియా తమ గ్రూప్ మ్యాచ్‌లన్నింటినీ శ్రీలంకలో ఆడాల్సి ఉంది. దీంతో ఇప్పటికే ఆసీస్ జట్టు కొలంబోకు చేరుకుంది. ఫిబ్రవరి 11న ఐర్లాండ్‌తో వరల్డ్ కప్ పోరును ఆస్ట్రేలియా స్టార్ట్ చేయనుంది. ఫిబ్రవరి 13న జింబాబ్వే, ఫిబ్రవరి 16న శ్రీలంక, ఫిబ్రవరి 20న ఒమన్‌తో తలపడనుంది. ఇక్కడ ఒక విషయం గమనిస్తే ఆస్ట్రేలియా ఉన్న గ్రూప్-బి లో అన్ని చిన్న జట్లే ఉన్నాయి. ప్రతి గ్రూప్ లో రెండు పెద్ద జట్లు ఉన్నప్పటికి గ్రూప్-బి లో మాత్రం ఆస్ట్రేలియాకు తిరుగులేకుండా పోయింది. జింబాబ్వే, ఒమన్,ఐర్లాండ్ జట్లు ఆసీస్ కు కనీస పోటీ ఇచ్చే దశలో లేవు. శ్రీలంక కూడా ఇటీవలే ఇంగ్లాండ్ తో టీ20 సిరీస్ ఓడిపోయి ఢీలా పడింది. స్థాయికి తగ్గట్టుగా ఆడితే గ్రూప్ 'బి' లో ఆస్ట్రేలియా ఈజీగా నాలుగు మ్యాచ్ లు గెలిచి అలవోకగా సూపర్-8 బెర్త్ కన్ఫర్మ్ చేసుకునేలా ఉంది. అసలే ఐసీసీ టోర్నీలంటే చెలరేగి ఆడే ఆస్ట్రేలియాకు తమ గ్రూప్ లో చిన్న జట్లు వేయడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఈ గ్రూప్ పై క్రికెట్ ఫ్యాన్స్ అసంతృప్తిగా ఉన్నట్టు తెలుస్తుంది. ఇటీవలే శ్రీలంకలో ప్రెస్ కాన్ఫరెన్స్ లో పాల్గొన ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ తమ జట్టు టీ20 వరల్డ్ కప్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. స్టార్ ఆటగాళ్లు స్టార్క్, కమ్మిన్స్ అందుబాటులో లేకపోయినా ఆస్ట్రేలియా జట్టు అత్యంత పటిష్టంగా కనిపిస్తుంది. 2026, ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 వరల్డ్ కప్ కోసం ఆస్ట్రేలియా శనివారం (జనవరి 31) తమ తుది జట్టును ప్రకటించింది. 15 మంది పేర్లతో కూడిన టీమ్‌ను అనౌన్స్ చేసింది. ఈ మెగా టోర్నమెంట్ కోసం ఆసీస్ ఇప్పటికే తమ తాత్కాలిక జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే.. వివిధ కారణాలతో తాత్కాలిక జట్టులో పలు మార్పులు చేస్తూ శనివారం తుది జట్టును ప్రకటించింది.

ఈ టీమ్‌లో ప్రధానంగా రెండు మార్పులు చోటు చేసుకున్నాయి. వెన్ను గాయం కారణంగా పాట్ కమ్మిన్స్ మెగా టోర్నీకి దూరం కాగా అతడి స్థానంలో బెన్ డ్వార్షుయిస్‌ను ఎంపిక చేసింది. ఇక, తాత్కాలిక జట్టులో ఉన్న మాట్ షార్ట్‌ను తప్పించి అతని స్థానంలో మాట్ రెన్షాను జట్టులోకి తీసుకుంది. సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు.

**2026 టీ20 వరల్డ్ కప్ కు ఆస్ట్రేలియా స్క్వాడ్:**

మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నోలీ, టిమ్ డేవిడ్, బెన్ డ్వార్షుయిస్, కామెరాన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమాన్, గ్లెన్ మాక్స్‌వెల్, మాథ్యూ రెన్షా, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా

# నాలుగైదు రోజుల్లో పాకిస్థాన్ దారికొస్తుంది: రవిచంద్రన్ అశ్విన్



- మ్యాచ్ జరిగితే చూడాలని ఆసక్తిగా ఉందన్న రవిచంద్రన్ అశ్విన్
- మ్యాచ్ జరగకుంటే పాకిస్థాన్ భారీ ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిక
- ఇరుజట్ల మధ్య తటస్థ వేదికల్లో మ్యాచ్‌లు కాబట్టి వేదిక సమస్య కాదని వ్యాఖ్య

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, పాకిస్థాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగితే చూడాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. టీ20 ప్రపంచకప్ 2026 ముంగిట పాకిస్థాన్ వివాదం వేళ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత్, పాకిస్థాన్ మధ్య వంద శాతం మ్యాచ్ జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశాడు. నాలుగైదు రోజుల్లో దాయాది దేశం దారికి వస్తుందని అభిప్రాయపడ్డాడు.వంద శాతం ఇరుదేశాల మధ్య మ్యాచ్ జరుగుతుందని ఆయన అన్నాడు. ఒకవేళ పాకిస్థాన్, భారత్ మధ్య మ్యాచ్ జరగకుంటే ఆ దేశం భారీ ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించాడు. బ్రాడ్‌కాస్టర్లు కూడా పెద్ద మొత్తంలో నష్టపోతారని, ఆ ప్రభావం అన్ని దేశాల క్రికెట్ బోర్డులపై పడుతుందని అన్నాడు. ఐసీసీ సమావేశంలోనూ ఈ అంశం చర్చకు వస్తుందని పేర్కొన్నాడు. పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) కోసం విదేశీ ఆటగాళ్లకు ఎన్ఓసీలు రావని చెప్పాడు.భారత్, పాకిస్థాన్ ఇప్పటికే తటస్థ వేదికల్లో పోటీ పడుతున్నాయని, కాబట్టి ఇక్కడ ఇరుదేశాల మధ్య మ్యాచ్‌లకు వేదిక అనేది కారణం కాదని పేర్కొన్నాడు. ఒక ప్రత్యర్థితో ఆడనని చెప్పడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నాడు. పాకిస్థాన్‌కు ఆ దేశమే శత్రువని, ఇందుకు వారి మైండ్ సెట్ కారణమని అన్నాడు. కాగా, ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు టీ20 ప్రపంచ కప్ 2026 భారత్, శ్రీలంక వేదికగా జరగనుంది. అయితే బంగ్లాదేశ్‌కు మద్దతుగా పాకిస్థాన్ ఫిబ్రవరి 15న కొలంబోలో భారత్‌తో జరగనున్న మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్టు ప్రకటించింది.

# టీ20 వరల్డ్ కప్ పై ధోనీ ఏమన్నారంటే..!

- ఈసారి అన్నీ ప్రమాదకరమైన జట్లే ఆడుతున్నాయన్న ధోనీ
- టీమ్ ఇండియా మరింత ప్రమాదకరమైన జట్టని వ్యాఖ్య
- పొట్టి ఫార్మాట్ లో ఆటగాళ్లపై ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని వెల్లడి




**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచ కప్ ఈ నెల 7 నుంచి ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. భారత్, శ్రీలంక వేదికగా జరగనున్న ఈ పొట్టి ప్రపంచకప్ విజేతగా నిలవబోయే జట్టు ఏదనే దానిపై మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఓ ఇంటర్వ్యూలో ధోనీ మాట్లాడుతూ భారత జట్టుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈసారి టీ20 వరల్డ్ కప్ లో పాల్గొంటున్న జట్లన్నీ ప్రమాదకరమైనవేనని చెప్పారు.అయితే, అన్ని జట్లలోకి భారత్ మరింత ప్రమాదకరమైన జట్టు అని, మన కుర్రాళ్లు అద్భుతమైన ఫామ్ లో ఉన్నారని చెప్పారు. పొట్టి ఫార్మాట్ లో ఆటగాళ్లపై ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని, భారత జట్టులోని ఆటగాళ్లు అందరికీ ఒత్తిడిలో ఆడిన అనుభవం పుష్కలంగా ఉందని అన్నారు. ఎవరు ఏ పాత్ర పోషించాలో జట్టులోని సభ్యులకు స్పష్టంగా తెలుసని ధోనీ చెప్పారు. మంచి జట్టుకు ఉండాల్సిన లక్షణాలన్నీ టీమ్ ఇండియాలో ఉన్నాయని వివరించారు.

**అదే భయపెడుతోంది..**

మ్యాచ్ జరిగే వేదికల్లో వాతావరణం తనను కలవరపరుస్తోందని ధోనీ చెప్పారు. శీతాకాలం కావడంతో కొన్ని నగరాల్లో మంచు కురుస్తోందని, మ్యాచ్ పై దీని ప్రభావం చాలా ఉంటుందని వివరించారు. ఇది చాలా విషయాలను ప్రభావితం చేస్తుందని, తాను ఆడుతున్న సమయంలోనూ డ్యూ (మంచు) అంటే భయాందోళనలకు గురయ్యానని చెప్పారు. ఇలాంటి సమయంలో టాస్ కీలక పాత్ర పోషిస్తుందని ధోని చెప్పుకొచ్చారు.



సాక్షి మాలిక్ యొక్క ఎఫర్ట్‌లెస్ జనవరి గ్లో

# నాని 'డబుల్' దూకుడు.. జోష్ కొనసాగించడం పక్కానా?



నేచురల్ స్టార్ నాని అంటే టాలీవుడ్ ప్రేక్షకులకు ముందుగా గుర్తుకొచ్చేది సహజమైన నటన, కథలకు ప్రాధాన్యత ఇచ్చే సెలెక్షన్. కెరీర్ ప్రారంభం నుంచే బాయ్ నెక్స్ట్ డోర్ ఇమేజ్ తో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న నాని, ఇప్పుడు స్టార్ హీరోగా మాత్రమే కాదు.. నిర్మాతగానూ తనదైన ముద్ర వేస్తున్నారు. హీరోగా వరుస విజయాలు సాధిస్తున్న ఆ స్టార్, నిర్మాతగా కూడా అదే జోష్ కొనసాగిస్తారా అన్న ఆసక్తి ఇండస్ట్రీలో పెరుగుతోంది. దసరాతో మాస్ అవతార్ లో అదరగొట్టిన నాని, హాయ్ నాన్నతో ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ప్రేక్షకులను కట్టిపడేశారు. ఆ తర్వాత కూడా వరుస హిట్స్ అందుకున్నారు. భిన్నమైన కథలను ఎంచుకుంటూ హిట్స్ అందుకోవడం ఆయన ప్రత్యేకత. ఇప్పుడు ది ప్యారడైజ్ వంటి భారీ అంచనాలు ఉన్న ప్రాజెక్ట్ తో మరోసారి కొత్త కథతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు.హీరోగా ఆయన కెరీర్ స్పీడ్ చూస్తుంటేడ మరో లెవల్ కు వెళ్లేలా కనిపిస్తోంది. ఇదే సమయంలో నిర్మాతగా కూడా నాని తీసుకుంటున్న నిర్ణయాలు ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. వాల్ పోస్టర్ సినిమాస్ బ్యానర్ పై కంటెంట్ బేస్డ్ సినిమాలను నిర్మిస్తూ కొత్త దర్శకులు, కొత్త కథలకు వేదిక కల్పిస్తున్నారు నాని. ఇప్పటికే హిట్ ఫ్రాంచైజ్ తో థ్రిల్లర్ జానర్ లో మంచి బ్రాండ్ క్రియేట్ చేశారు. ప్రతి పార్ట్ ప్రేక్షకులను థ్రిల్ చేస్తూ కమర్షియల్ సక్సెస్ సాధించింది.

అలాగే చిన్న సినిమాగా వచ్చిన కోర్ట్ అనూహ్యంగా బాక్సాఫీస్ వద్ద లాభాలు తెచ్చిపెట్టింది. తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఆ చిత్రం 2025లో అత్యధిక లాభాలు సాధించిన చిన్న చిత్రాల్లో ఒకటిగా నిలవడం విశేషం. దీంతో నిర్మాతగా నాని కథలపై పెట్టే నమ్మకం, ప్లానింగ్ ఎంత పక్కాగా ఉందో మరోసారి రుజువైంది. 2026లో నిర్మాతగా నాని నుంచి ఎలాంటి సినిమాలు లేకపోయినాడ 2027 కోసం మాత్రం భారీ ప్లాన్ రెడీ చేస్తున్నారట.ఒకేసారి మూడు ప్రాజెక్టులను లైనప్ లో పెట్టడం విశేషం. అందులో ఒకటైన హిట్ 4లో తమిళ స్టార్ కార్తీ హీరోగా నటించనున్నారు. శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కనున్న ఆ చిత్రం పై భారీ అంచనాలు ఉన్నాయి. కోర్ట్ దర్శకుడు రామ్ జగదీష్ తో మరో సినిమా ప్లాన్ చేస్తుండగా, దుల్కర్ సల్మాన్ హీరోగా నటించే అవకాశాలు ఉన్నాయి. తన సోదరి దీప్తి ఘంటా దర్శకత్వంలో ఒక చిన్న బడ్జెట్ సినిమా కూడా నిర్మించబోతున్నారు నాని. మొత్తానికి హీరోగా వరుస హిట్స్ తో దూసుకుపోతున్న నానిడ నిర్మాతగా కూడా అదే సక్సెస్ ట్రాక్ కొనసాగిస్తారా అన్న చర్చ మొదలైంది. కథలపై నమ్మకం, కొత్త టాలెంట్ కు అవకాశం, కంటెంట్ కు ప్రాధాన్యత.. ఇవన్నీ చూస్తుంటే వాల్ పోస్టర్ సినిమాస్ బ్యానర్ నుంచి మరోసారి విజయాల పరంపర కొనసాగడం ఖాయమే అనిపిస్తోంది. హీరోగానే కాదు.. నిర్మాతగానూ నాని డబుల్ దూకుడు చూపించడానికి సిద్ధమయ్యారనే చెప్పాలి.



పాలక్ తివారీ యొక్క బ్లాక్ గ్లామ్ మూమెంట్

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com